ఎలక్షన్ వార్ 2023
అనుదినం... జనస్వరం
హైదరాబాద్-మేడ్చల్
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12 పేజీలు
గురువారం 26 అక్టోబర్ 2023
www.navatelangana.com

రాష్ట్రం ఏర్పడిన తర్వాతే సనత్ నగర్ అభివృద్ధి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- రామ్‌గోపాల్‌పేటలో ఇంటింటి ప్రచారం



వివరాలు 3 లో...

ఒక్కరోజే రూ. 58,44,374 నగదు సీజ్

- ఇప్పటివరకు రూ 39,56,31,660 నగదు సీజ్
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



వివరాలు 4 లో...

సెటిలర్లే కీలకం...



- మారుతున్న నగర రాజకీయం
- గ్రేటర్‌లో పుంజుకుంటున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్ హామీలపై అసంతృప్తులు
- బోర్లాపడ్డ బీజేపీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యావంతులైన గ్రేటర్ ఓటర్లు ఈసారి మార్పు కోరుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సిటీ ఓటర్లు బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచారు. అయితే జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి రాజకీయ పరిస్థితులు మారాయి. స్థానిక సమస్యలు బీజేపీకి కలిసొచ్చాయి. ఎవరూ ఊహించనివిధంగా ఓటింగ్ శాతం పెరిగింది. తర్వాత బీజేపీ రంగు బయట పడటం తోపాటు అధికార బీఆర్ఎస్ వైఫల్యా లతో కాంగ్రెస్ పుంజుకుం టోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో గతమెంతో ఘనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ తిరిగి పూర్వవై భవంపైపు అడుగులేస్తోంది. జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో నగర ప్రజలు బీజేపీ, బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపినా ఈ సారి ఆ పరిస్థితి లేదని ఓటర్లు తమ మనోగతాన్ని వెల్లడిస్తున్నారు. ప్రస్తుతం హస్తం వైపు ఆకర్షితులవుతున్నారు. నగరంలో దాదాపు 30లక్షలకు పైగా సెటిలర్ ఓటర్లున్నారు. ఈ ఎన్నికల్లో సెటిలర్ ఓటర్లు కీలకం కానున్నాయి. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ హవా చాటుకున్నా ఇప్పుడా పరిస్థితులు లేవు. రోజురోజుకు రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. బీజేపీ రాజకీయాలతో విసుగు చెందిన జీహెచ్ ఎంసీ ఓటర్లు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్‌పై అసంతృప్తితోవున్న నగర వాసులు మార్పును కోరుకుంటున్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. శివారు నియోజకవర్గాల ఓటర్లు గతంలో బీఆర్ఎస్ మద్దతుగా నిలిచినా ప్రస్తుతం చాలా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. చాలా మంది నేతలు బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్ వైపు మళ్లారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబును ఇబ్బంది పెడుతున్న వైసీపీకి కేసీఆర్ మద్దతుతోపాటు కేటీఆర్ ఇటీవల చేసిన వాఖ్యలు కారణమవుతున్నాయి. మరో వైపు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు నగర ప్రజల్లోకి వెళ్లాయి. ఆరు గ్యారెంటీలపై



మిగతా 2 లో...

ఓటర్లకు రూట్ మ్యాప్‌లు

- పోలింగ్ కేంద్రానికి సులువుగా చేరే విధంగా ఏర్పాట్లు
- వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే వెసులుబాటు




నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారించిన జీహెచ్ఎంసీ అధికారులు ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కసరత్తు చేస్తున్నారు. ఎస్.ఎం.ఎస్ ద్వారా ఓటు వినియోగించుకోవడానికి సంక్షిప్త సమాచారాన్ని పంపుతున్నారు. అంతేకాకుండా ఈ సారీ ఓటర్లు తమ పోలింగ్ కేంద్రానికి సులువుగా చేరే విధంగా రూట్ మ్యాప్‌ను ఏర్పాటు చేస్తున్నారు. రూపొందించి మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో పొందుపరుస్తున్నారు. దాంతోపాటే వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే వెసులుబాటును కల్పించారు. 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఫారం-12డీ ద్వారా ఇంటి వద్దే ఓటు వేసే వెసులుబాటు కల్పించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సందేహాలను నివృత్తి చేయడానికి ఓటరు అసిస్టెంట్ బూత్‌లను ఏర్పాటు చేస్తున్నారు. రిటర్నింగ్ అధికారులు తమకు కేటాయించిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో సెక్టోరియల్ అధికారుల ద్వారా అవసరమైన మరమ్మతులు చేయిస్తున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్దేశించిన ఓటర్లు దాటితే ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లు ఓటరు జాబితాలో తమ పేర్లను రీ-చెక్ చేసుకోవడానికి కరపత్రాల ద్వారా

మిగతా 8 లో...

సికింద్రాబాద్‌లో అగ్నిప్రమాదం




- నవకేతన్ కాంప్లెక్స్‌లో ఘటన
- సెల్లార్ నుంచి 8వ అంతస్థుకు పాకిన మంటలు
- తప్పిన ప్రాణ నష్టం

వివరాలు 8 లో...

మాజీ ఎమ్మెల్యేపై ఎమ్మెల్యే దాడి

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఓ టీవీ ఛానల్ లైవ్ ప్రోగ్రాంలో ఘటన



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ఓ టీవీ ఛానల్ పెట్టిన లైవ్ డిబేట్‌లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ సహనం కోల్పోయారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై వివేకానంద్ దాడి చేశారు. సమస్యల మీద మొదలైన చర్చ వ్యక్తిగత ఆరోపణలతో సహనం కోల్పోయిన ఎమ్మెల్యే ఒక్కసారిగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై దాడి చేసి గొంతు పట్టుకునే స్థాయికి చేరింది.

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రజా సమస్యలపై ఓ టీవీ ఛానల్ బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులతో బుధవారం ఓపెన్ డిబేట్ కార్యక్రమం నిర్వహించింది. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కోలన్ హన్మంత్ రెడ్డి పోటీలో ఉన్నారు. ఆ టీవీ ఛానల్ ఓపెన్ డిబేట్ కు వీరు ముగ్గురు హాజరయ్యారు. అయితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగిన భూకబ్జాల విషయంలో బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, బీజేపీ అభ్యర్థి ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లకు మాట మాట పెరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ భూముల కబ్జాల పర్వం ఎక్కువైందని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఆరోపించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

మిగతా 9 లో...

2

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

రూ. 3 లక్షల 90 వేలకు అమ్మవారి లడ్డును దక్కించుకున్న శివ కుమార్



నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెమిని కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో 21 కిలోల లడ్డు వేలం పాట జరిగింది. స్థానికుడైన గంట శివ కుమార్ రూ.3 లక్షల 90 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తరపున శివ కుమార్‌కు తులం బంగారాన్ని బహుకరించారు. అలాగే లక్కి డ్రాలో గౌలిపుర వాసి రుదేక్ష అనే యువతి అమ్మవారి ముక్కు పుడకను దక్కించుకున్నారు. అమ్మవారి చీరను రూ.75కు టేకుల మురళీ కష్ణ, రూ.76కు బోన్ మోన్ సంతోష్ లు దక్కించుకున్నారు. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మెన్ చెర్క నవీన్ కుమార్ (డింభ), అధ్యక్షుడు బోన్ మోన్ మహేష్, ప్రధాన కార్యదర్శి మామిడి సతీష్, కోశాధికారి గాండ్ల అనిల్ కుమార్, అసోసియేషన్ సభ్యులు మోహన్ రాజ్, నరేష్, క్రాంతి, సురేష్, శివ ప్రసాద్, గంట రవి తది తరులు పాల్గొన్నారు. 9 ఏండ్లుగా అమ్మవారి మండపంలో లడ్డును వేలం పాట వేస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

నగరంలో ఎస్ఎఫ్ఏ క్రీడా మహోత్సవం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ 5వ ఎడిషన్‌తో ఈ ఏడాది క్రీడా మహోత్సవం హైదరాబాద్‌కు తిరిగి వచ్చింది. హైదరాబాద్‌లో జరిగే ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ 30 కంటే ఎక్కువ క్రీడా విభాగాల్లో విస్తరించి గతంలో కంటే గొప్పగా, మరింత ఉల్లాసంగా ఉండనున్నట్లు ఎస్ఎఫ్ఏ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది.అసాధారణ ప్రతిభ, ఆసక్తికరమైన పోటీని ప్రదర్శిస్తూ, ఈ బహుళ-క్రీడల పోటీలో 1,000 పాఠశాలల నుండి 27,000 కంటే ఎక్కువ మంది పాఠశాల క్రీడాకారులు పాల్గొంటున్నారు.నగరంలో 'క్రీడలలో నెంబర్ వన్ పాఠశాల'ను వీరి నుండి కనుగొనగలరు. హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియం, గచ్చిబౌలి స్టేడియం, శ్రీరామ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కేటింగ్ మైదానాలు పాఠశాల అథ్లెట్లు తమ పాఠశాలల కోసం అత్యధిక పోడియం విజయాల కోసం పోటీ పడటంతో సందడిగా మారాయి.ఈ చాంపియన్‌షిప్‌లు రేపటి ఛాంపియన్‌లను కనుగొనడానికి అనువైన బ్రీడింగ్ గ్రౌండ్స్‌గా ఉపయోగపడతాయి.ఈ ప్రతిష్టాత్మక పోటీలలో పాల్గొనే యువ అథ్లెట్లు కీర్తి కోసం పోటీ పడడమే కాకుండా అమూల్యమైన అనుభవాలు, జీవిత నైపుణ్యాలు, మరపురాని జ్ఞాపకాలను పొందుతారు. వారు వ్యక్తులుగా, క్రీడా ఔత్సాహికులుగా ఎదగడానికి ఈ పోటీలు సహాయపడతాయి.బాలికలు ఇష్టపడే క్రీడలుగా అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, త్రోబాల్ ఉంటాయి.పురుష అథ్లెట్లు ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, త్రోబాల్‌లను తమ ఇష్టపడే టాప్ 5 క్రీడలుగా ఎంచుకుంటున్నారు. సాటిలేని క్రీడా అనుభవాన్ని అందించడానికి ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్‌లు యువ అథ్లెట్‌లకు ప్రొఫెషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పరికరాలు, సర్టిఫైడ్ మ్యాచ్ అధికారులు, స్పోర్ట్స్ అసోసియేషన్‌ల ద్వారా రిఫరీలు, ఆన్-సైట్ ఫిజియోథెరపిస్ట్‌లు, క్లినిక్‌లు, వర్క్‌షాప్‌లతో సహా సమగ్ర వైద్య స్టేషన్ల ద్వారా సన్నద్ధమవుతాయి.డిజిటల్‌గా ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ వివరణాత్మక గణాంకాలు, పనితీరు విశ్లేషణ, మ్యాచ్ వీడియోగ్రఫీతో క్రీడాకారులను సన్నద్ధం చేస్తుంది.ఒలింపిక్స్ వంటి ఈ బహుళ-క్రీడా ప్లాట్‌ఫారమ్ వద్ద ప్రతి పాఠశాల క్రీడలలో పోటీ పడేందుకు తమ అథ్లెట్ బందాన్ని పంపవచ్చు.నేడు హైదరాబాద్ ఈవెంట్‌తో గ్రాండ్ టోటల్‌ను నూతన మైలురాయికి తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. భారత యువతలో క్రీడల పట్ల పెరుగుతున్న మక్కువకు ఇది నిదర్శనం.అన్ని మ్యాచ్



దళిత జాతులను సీఎం చేయడమే పార్టీ లక్ష్యం

- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కష్ణ స్వరూప్
- పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తమ పార్టీ అధికారంలోకి వస్తే దళిత జాతులైన ఎస్సీ, ఎస్టీ, బీసిలకు ముఖ్యమంత్రి పదవి సాధించి పెట్టడమే తమ పార్టీ లక్ష్యమని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ప్రకటిం చారు. బుధవారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామని, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టి సామాజిక వర్గాలకు అన్ని జీవన, సామాజిక రంగాలలో సోషల్ జస్టిస్ అమలు చేస్తామని, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళా, మేధావుల హక్కులు అమలు, పౌరులందరికి సామాజిక రక్షణ కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.దళిత జాతులకు రక్షణ కల్పించడం, ఎస్సీ, ఎస్టీ చట్టంను పటిష్టంగా అమలు చేయడం, నిందితులను కఠినంగా శిక్షించడం, వ్యవసాయ, పారిశ్రామిక, పర్యావరణ రంగాలను అభివద్ధి చేయడం, పౌరులందరికి ఆరోగ్యం రక్షణ, సంక్షేమం, జీవన అవకాశాలను ఉచితంగా కల్పిస్తామని, ఎస్సీ, ఎస్టీ, బీసిలకు విద్యా ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు 80 శాతానికి పెంపుదల, ప్రజలందరికీ విద్య, వైద్యం ఉచితంగా అందజేస్తామన్నారు. పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం సాధనకు కషి, భూమిలేని పేదలందరికి రెండు ఎకరాల భూమి పంపిణి, భూసంస్కరణ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయడం, సొంత ఇల్లు లేని వారికి ఐదు సెంట్లు భూమి పంపిణి, గహం ఉచితంగా నిర్మించడం, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామన్నారు.విద్యా, ఉద్యోగ, ఆరోగ్య రంగాలకు బడ్జెట్ లో 50 శాతం నిధులను కేటాయిస్తామని, తెలంగాణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, కోర్టుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన హామీలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ ఎన్నికల కమిటీ అధ్యక్షులు వి.ఎల్.రాజు పాల్గొన్నారు.





హైదరాబాద్ మహానగరంలో రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీద ఆకలితో జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు వాహనంలో సంచరిస్తూ 239వ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్టు స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని తెలిపారు.

సెటిలర్లే కీలకం...



(మొదటి పేజీ తరువాయి)

నగరంలో ప్రధానంగా చర్చించు కుంటు న్నారు. తెలంగాణలో గోల్కొండ కోటపై కాషాయంజెండా ఎగురవేస్తామన్న కమలంనాథులు అంతర్గత సమస్యలతో సతమతు వుతున్నారు. ఇక బీఆర్ఎస్‌పై నగరవాసుల్లో అసంతృప్తి ఉంది. దాంతో నగరవాసులు మార్పును కోరుకుంటున్నారు. ఇవన్నీ కాంగ్రెస్‌కు కలిసోచ్చే అవకాశలు.

గ్రేటర్‌లో పాగాకు టీడీపీ కసరత్తు

తెలంగాణ టీడీపీ సైతం గ్రేటర్‌లో పోటీచేయాలని హడావుడి చేస్తోంది. పార్టీ బలంగావున్న నియోజక వర్గాల్లో పోటీచేయాలని కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా సనత్‌నగర్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేర్‌లింగంపల్లి, మల్కాజ్‌గిరి, జూబ్లీహిల్స్, ఉప్పల్‌తోపాటు శివారు ప్రాంతాల్లో టీడీపీకి క్యాడర్ ఉంది. గతంలో ఆ ఓట్లు బీఆర్ఎస్‌కు మళ్లినా ఈ సారీ ఎన్నికల్లో టీడీపీకి మళ్లీ మొగ్గుచూపే అవకాశా లున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ 3.5శాతం ఓట్లను సంపాదించుకుంది. దానికనుగుణంగా టీడీపీ ముందడుగు వేయాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లో అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థు లను బరిలోకి దించాలని ప్రయత్నిస్తోంది. ఇప్పటికే అన్ని నియోజక వర్గాల నుంచి ఆశావాహుల నుంచి దరఖాస్తులను సేకరించారు. బలమైన నేతలను సైతం గుర్తించారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ,జనసేనా కలిసి పోటీచేయనున్న తరుణంలో, తెలంగాణాలో సైతం పొత్తుల విషయంలో ఏవిధంగా ముందుకు వెళ్లాలో పార్టీ ఆధిస్థానం నిర్ణయం మేరకు ముందుకు వెళ్లాలని తెలంగాణ టీడీపీ క్యాడర్ ఆలోచిస్తోంది. చంద్రబాబు జైల్లో ఉండడంతో అభ్యర్థులను ప్రకటించేందుకు కాస్త ఆలస్యమైనా, చంద్రబాబు నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే అభ్యర్థులను ప్రకటించే అవకాశముంది. గ్రేటర్‌లో బాలకృష్ణతో ప్రచారం చేయించే యోచనలో ఉన్నారు. ఎలాగైనా గ్రేటర్‌లో పాగా వేసే యోచలనలో ఉన్న టీడీపీ జనసేనా బీజేపీతో సైతం పొత్తుపెట్టుకునే అవకాశ ముందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.



విజయ దశమి పండగ సందర్భంగా ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఆవరణలోని పోలీస్ అవుట్ పోస్ట్ కార్యాలయంలో నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లా. మాణిక్ రావు , అర్ఎంఓ డాక్టర్ రఫీ, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు. నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

పంచ్' తంత్రం



మేనిఫెస్టోలు చూస్తే
మతిపోవుట ఖాయం
నమ్మి నీవు ఓటేస్తే
బతుకంతా గాయం!!

బిస్కెట్లను వేసారని
ఓటేస్తే ప్రమాదం
బిర్యానీ తిననేర్పిన
నేతలకే ప్రమోదం!!

-సత్యానంద్

రాష్ట్రం ఏర్పడిన తర్వాతే సనత్ నగర్ అభివృద్ధి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సనత్ నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని బీఆర్ఎస్ సనత్ నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం రాంగోపాల్ పేట డివిజన్‌లోని మంజు థియేటర్, ఆవుల మంద, నాగన్న దేవిడి, కళాసి గూడ, బర్ధన్ కాంపౌండ్, కండోజి బజార్‌లలో పాదయాత్రగా మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రతీ ఇంట ఆయనకు మహిళలు నుదుటన తిలకం దిద్ది, మంగళ హారతులు పట్టి సాదర స్వాగతం పలికారు. ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ శాలువాలతో సత్కరిస్తూ తమ అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల నుంచి ఎన్నో సమస్యలతో గోస పడుతున్న నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన 10 సంవత్సరాలలోనే తొలగించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తన దష్టికి వచ్చినే వెంటనే పరిష్కరిస్తూ వస్తున్నట్టు చెప్పారు. 2014కు ముందు నియోజకవర్గ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థలను కోట్లాది రూపాయల వ్యయంతో అభివద్ధి చేసినట్టు వివరించారు. నూతన రిజర్వాయర్‌లను నిర్మించి తాగునీటి సమస్యను కూడా పరిష్కరించినట్టు తెలిపారు. 50 సంవత్సరాలలో ఈ ప్రాంతం నుంచి గెలుపొంది గొప్ప గొప్ప పదవులను అనుభ వించిన వాళ్ళు కూడా చేయలేని, ఎవరు ఊహించని స్థాయిలో అభివద్ధి చేశామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్క రించాలి.. నియోజకవర్గాన్ని అభివద్ధి చేయాలనే చిత్తశుద్ధి గత నాయకులలో లేని కారణంగానే అభివద్ధికి నోచుకోలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ సహకారంతో సనత్‌నగర్ నియోజకవర్గాన్ని అభివద్ధిలో మోడల్‌గా తీర్చిదిద్దామని, మరోసారి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మిగిలిన అభివద్ధి పనులను కూడా చేపడతామని హామీ ఇచ్చారు. ప్రచారంలో మంత్రి వెంట బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, కిరణ్మయి, బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి, బీఆర్ఎస్ డివిజన్ అద్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆంజనేయులు, విజయ్, ఆనంద్ పాటిల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అదం సంతోష్ జోరుగా ప్రచారం

నవతెలంగాణ-ఓయూ

మెట్టుగూడలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ బుధవారం పాదయాత్ర చేపట్టారు. స్కైలాబ్ హెూటల్ నుంచి ప్రారంభమై మెట్టుగూడలో పలు కాలనీలు, ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. గడుప గడుపకు వెళ్తూ కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ పాదయాత్రలో ఆదం సంతోష్‌కు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఆదం సంతోష్‌ను గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ 35 ఏండ్లుగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రజా సేవలో ఉన్నానని, ఈసారి తనకు అవకాశం ఇస్తే అభివద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని పద్మారావు అభివద్ధి చేయడంలో విఫలం చెందారని మండి పడ్డారు. బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు గుంటి కష్ణ జాతీయ నాయకులు మర్రి రాఘవయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు నాయకులు ఆదమ్ ఉమాదేవి, ఆదమ్ శ్రుజన్ కుమార్,షకీల్



నవతెలంగాణ-బంజారా హిల్స్...

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీ విజయ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ఖైరతాబాద్ కార్యాలయము వద్ద కాంగ్రెస్ పార్టీ డీవిజన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు మంగళవారం రాత్రి దసరా పండుగ పురస్కరించుకొని రవాణా దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎస్కే షరీఫ్,మోహన్ యాదవ్,బాబా గౌడ్, పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నవతెలంగాణ-కంటోన్మెంట్

నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళి వచ్చే ఎన్నికలలో బీజేపీ గెలిచేలా కషి చేస్తామని బీజేపీ సీనియర్ నేత వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు కంటోన్మెంట్లో మీడియాతో ఆయ న మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి లేకుండా సమర్థవంతమైన పరిపాలన జరగాలంటే ఒక్క బీజేపీతోననే సాధ్యమని, అందుకే రాబోయే ఎన్నికలలో ప్రజలంతా బీజేపీని గెలిపించాలని వర్రీ తులసీ రామ్ విజయ్ కుమార్ కోరారు.

ఈజిప్ట్ ఆవిర్భావం సంపుటి ఆవిష్కరణ



నవతెలంగాణ-కల్చరల్

ఈజిప్ట్ అభిర్భావం లో 4500 సంవత్సరాల తెలుగు జాతి వైభవం కూడా ఉన్నదని పరిశోధనాత్మకంగా తన రచనలో డాక్టర్ ఎస్. వేణుగోపాల్ వెలుగులోకి తీసుకు వచ్చారని ప్రముఖ కవి, రచయిత, పూర్వ భూగర్భ గనుల శాఖ సంచాలకులు డాక్టర్ వి. డి. రాజగోపాల్ ప్రశంసించారు. బుధవారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ భాష సాంస్కతిక శాఖ, సుధా ప్రచురణాలయం, కళ పత్రిక సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత, సీనియర్ పాత్రికేయులు డాక్టర్ యస్. వేణుగోపాల్ రచించిన ఈజిప్ట్ ఆవిర్భావం, 4500 సంవత్సరాల తెలుగు జాతి వైభవం సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ వి డి రాజగోపాల్ సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. వేల ఏళ్ళ ఘన చరిత్ర ఈజిప్ట్ కు వున్నదని, అక్కడ మన తెలుగు రాష్ట్రాల మూలాలు కూడా ఉన్నాయని అంశాన్ని రచయిత వివరణ ఆసక్తి కరం గా వుందని అన్నారు సభాధ్యక్షత వహించిన కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ రచయిత వేణుగోపాల్ సీనియర్ పాత్రికేయులుగా సుపరిచితులు అని, ఆయన పరిశోధనలను ప్రభుత్వం చిన్నచూపు చూసిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పుస్తకమే అయినా అందులో నాలుగున్నరేళ్ల పాటు ఆయన పడిన శ్రమ కనిపిస్తున్నదని అభినందించారు. ప్రముఖ సినీ గేయ రచయిత, డాక్టర్ వడ్డేపల్లి కష్ణ, మెట్రో టివి చీఫ్ ఎడిటర్ కొండవీటి జయప్రసాద్, యువకళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీ నారాయణ, జివిఆర్ ఆరాధన అధ్యక్షులు గుదిబండి వెంకటరెడ్డి, కవయిత్రి చేబ్రోలు శశిబాల, అటవీ శాఖ అధికారి ఎ. ఎల్. కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రచయిత యస్ వేణుగోపాల్ స్పందిస్తూ తాను ఈజిప్ట్ ఆవిర్భావం గురించి ఎన్నో పుస్తకాలు పరిశోధించి ఎంతో కష్టపడి వెలుగులోకి తెచ్చానని, తెలుగు మూలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో వెతకడం తనకు ఇష్టమని చెప్పారు. కవి పి.వై. బాబు సమన్వయం లో జరిగిన కవి సమ్మేళనం లో పలువురు కవులు తెలుగు భాష వైభవం పై బులుసు సీతారామమూర్తి, ఆచార్య శోభా దేశ్ పాండే, అరవ రవీంద్రబాబు, సంపంగి నరసింహ,ఎం. సత్యవీణ, మల్కనీ విజయలక్ష్మి,

ఓటింగ్ యంత్రాలను డీఆర్సీలకు జాగ్రత్తగా చేర్చాలి

జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను డీఆర్సీలకు జాగ్రత్తగా ఎలాంటి తప్పులు జరగకుండా చేర్చాలని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం చాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లేగ్రౌండ్‌లోని ఈవీఎం స్ట్రాంగ్ రూంను కలెక్టర్ సందర్శించారు. అనంతరం రాండమైజేషన్ ద్వారా జిల్లాలోని 15 నియోజకవర్గాలకు కేటాయించిన ఈవీఎంలను పరిశీలించి అక్కడి ఎన్నికల అధికారులకు వాటి రవాణాపై తగు సూచనలు చేశారు. ఎన్నికల అధికారులను డీఆర్సీలు, ఈవీఎంలను భద్రపరచ డానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈవీఎంలు చేరవేసే వాహనాలకు గట్టి భద్రత కల్పించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్నికలు జరిగే సమయంలో అధికారులు చాలా జాగ్రత్తగా ఓటర్లతో వ్యవహరించాలని, ఓటింగ్ యంత్రాలను ముందే పరీక్షించి భద్రపరచుకోవాలని సూచించారు.

అలయ్ బలయ్‌లో పాల్గొన్న ఎన్. గౌతమ్ రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ 17వ అలయ్ బలయ్ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్. గౌతమ్ రావు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఏడెల్లి అజయ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, కెంచె చంద్రశేఖర్, ఎం. మధుసూదన్ యాదవ్, ఏడెల్లి భాస్కర్, యువ మోర్చా నాయకులు ఏడెల్లి బాలు, బి.సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

నేర ప్రవృత్తి మార్చుకోకపోతే కఠిన చర్యలు

- ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జాంగిర్ యాదవ్



నవతెలంగాణ - ముషీరాబాద్

నేర ప్రవత్తి మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం అని ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జాంగిర్ యాదవ్ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 20 మంది రౌడీ షీటర్లు సస్పెక్ట్ షీటర్‌లకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్‌లు ప్రజలను భయభ్రాంతులకు ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు వారి హక్కులకు భంగం కలిగిస్తే బాధ్యులపై పిడియాక్ట్ నమోదు చేస్తామన్నారు. సమాజంలో ప్రశాంత వాతావరణానికి కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు మీపై పోలీస్ నిఘా ఉంటుందని అన్నారు. ఏదైనా నేరానికి పాల్పడితే జరిమానా లేదా జైలు శిక్ష తప్పవని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, అనవసరమైన గొడవలకు వెల్లకుండా ఉండాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు ప్రసాద్ రెడ్డి, ప్రేమ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు

భారత చైతన్య యువజన పార్టీ ఆవిర్భావం



- రైతులను ఆదుకోవడమే ప్రధాన అంశం
- భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

తెలంగాణలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించుట కోసం రైతులను ఆదుకొనుటే ప్రధాన అంశంగా, తెలంగాణలో భారత చైతన్య యువజన పార్టీ స్థాపించటం జరిగిందని భారత చైతన్య యాత్ర పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 70 లోని జర్నలిస్టు కాలనీ హౌస్ నెంబర్ 28/ఏ లోని మూడో ఫ్లోర్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రామచంద్ర యాదవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి పార్టీ మ్యానిఫెస్టోను, సిద్ధాంతాలను తెలియపరిచారు. అదే విధంగా రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో బలమైన అభ్యర్థులను పోటీలో ఉంచుతామని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ, రైతుల ఓట్లు తమ పార్టీకి అనుకూలంగా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్న చిన్న పథకాలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని, తమ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు, అన్ని వర్గాల వారికి విలువైన పథకాలు ఉంటాయని అన్నారు. తెలంగాణలో బీసీలకు, మహిళలకు ఎక్కువ సీట్లు ఇచ్చి అధిక శాతం సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అన్ని ప్రధాన పార్టీలకు దీటుగా బీసీవై పార్టీ ప్రచారంలో ప్రజలను ఆకర్షించి, ప్రధానంగా రైతుల ఓట్లతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోపిడీ చేసిన బీఆర్ఎస్ పార్టీని ఓడించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళ్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బలమైన నాయకులు ఉన్నారని, త్వరలో నాయకులను ప్రకటించి ప్రచారం మొదలు పెడతామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని కూడా బయటకు తీస్తామని అన్నారు.

స్వయం పాలనలో ప్రజలు అంతా సంతోషంగా ఉండాలి



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

స్వయం పాలనలో ప్రజలు అంతా సంతోషంగా ఉండాలని, అది తమ సంకల్పమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని హమాలీ బస్తీలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలలో మంత్రి తలసాని శ్రీనివాస్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ప్రతిష్ఠించిన బొడ్రాయికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో జీవించాలనే ఉద్దేశంతో బొడ్రాయిని ప్రతిష్ఠించడం ఒక ఆచారంగా వస్తుందని తెలిపారు. హమాలీ బస్తీలోని ప్రజలు కూడా సంతోషంగా ఉండాలనే ఆలోచనతోనే బస్తీవాసుల కోరిక మేరకు నూతనంగా బొడ్రాయిని ప్రతిష్ఠించినట్లు తెలిపారు. బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా బస్తీ వాసులు తమ ఇంటి ఆడపడుచులు, బంధువులను ఆహ్వానించడంతో ఎంతో సందడిగా మారి బస్తీ మొత్తం పండుగ వాతావరణం నెలకొన్నది. గురువారం బస్తీవాసులు నూతన బొడ్రాయి వద్ద బోనాలు సమర్పిస్తారని నిర్వహకులు తెలిపారు. ఇరుకైన ఇండ్లలో సరైన వసతులు లేక బస్తీవాసులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తామని చెప్పి నిధులు మంజూరు చేశారని, బస్తీవాసులలో కొందరు సుముఖంగా లేకపోవడం వలనే పనులు చేపట్టలేదని మంత్రి చెప్పారు. బస్తీవాసులు ఈ విషయంలో ఏకాభిప్రాయం సాధించాలన్నారు. బస్తీవాసుల సౌకర్యార్థం బస్తీ దవాఖానాను కోడా ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు, మందులు అందిస్తున్నట్టు తెలిపారు. అన్ని రకాల సౌకర్యాలు, అవసరాలను తీర్చేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్, కార్పొరేటర్‌లు హేమలత, సునీత, బీఆర్ఎస్ పద్మారావు నగర్ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, బస్తీ అధ్యక్షులు సుభాష్, యాదగిరి, అంజయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజే రూ. 58,44,374 నగదు సీజ్

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా బుధవారం పోలీస్ అథారిటీ ద్వారా రూ.58,44,374 నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ రోనాల్డ్ రోస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రూ 39,56,31,660 నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. ఎఫ్.ఐ.ఆర్‌లు 19 నమోదు కాగా ఇప్పటి వరకు 334 చేయడం జరిగిందని తెలిపారు. లా అండ్ ఆర్డర్ కింద లైసెన్స్ ఆయుధాలను ఈ రోజు 13 సేకరించారన్నారు. నాన్ బెయిలబుల్ వారంట్ 2 కేసులు నమోదయ్యాయని తెలిపారు. 795 పోస్టర్లను తొలగించగా, 444 బ్యానర్లను తమ సిబ్బంది తొలగించిందన్నారు. ఎక్సైజ్ శాఖ ద్వారా 277 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేశామన్నారు.

విద్యానగర్ టీఆర్టీ క్వార్టర్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించండి.



నవతెలంగాణ-అంబర్‌పేట

నల్లకుంట డివిజన్ పరిధిలోని టీఆర్టీ క్వాటర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (విద్యానగర్) కార్యవర్గం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని అసోసియేషన్ సభ్యులు వన్నాడి రమేశ్ కుమార్, విద్యానగర్ యూత్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జి. శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం క్వార్టర్స్‌లోని విద్యానగర్ రైల్వే స్టేషన్ రిజర్వేషను కౌంటర్ వద్ద సామాజిక భవనం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2015 సంవత్సరంలో అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు జరిగాయని, ప్రతీ మూడు సంవత్సరాలు ఒక సారి నిర్వహించాల్సి ఉండగా నేటి వరకు నిర్వహిం చకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కాలనీ వాసులు అవసరానికి సామాజిక భవనాన్ని అసోసియేషన్ కార్యవర్గం ఇవ్వకుండా వేధిస్తున్నారని, కాలనీలో సమస్యలు కో కొల్లలుగా ఉన్నాయని తెలిపారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో అసోసియేషన్ పూర్తిగా విఫలమైందని చెప్పారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఏక పక్షంగా వ్యవహరిస్తూ ఎన్నికలను జరుపకుండా దాటి వేత ధోరణి అవలంభిస్తూ కాలనీ వాసులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వారు తీవ్రంగా విమర్శించారు. కాలనీలో నిర్మిస్తున్న అపార్టుమెంట్, భవనాల వద్ద అక్రమ వసూలు చేస్తూ స్థానికులను వేధిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక శాసన సభ్యుడికి, పార్లమెంట్ సభ్యునికి అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్టు వారు చెప్పారు. అసోసియేషన్ సభ్యులు, జానన్ విల్సన్, ఎస్. నర్సింగరావు, ఎంఏ మతీన్, కాలనీ మైనార్టీ అధ్యక్షుడు అబ్బాస్ ఫారూబీ పాల్గొన్నారు.



డిసెంబర్ 14 నుంచి 17 వరకు హైదరాబాద్ జింఖానా గ్రౌండ్‌లో వీరభద్ర స్వామి కళ్యాణం వీధి పల్లకి నిర్వహణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ రచయిత నటుడు తనికెళ్ల భరణి సేవా సమితి నాయకులతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

నవతెలంగాణ - బంజారాహిల్స్

కొత్తపేటలో జెమినీ టీవీ సీరియల్ నటుల సందడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జెమినీ టీవీ సీరియల్ నటులు బతుకమ్మ సంబురాల్లో భాగంగా అభిమానులతో కలిసి కొత్తపేటలో సందడి చేశారు. దసరా, బతుకమ్మ పండుగ సంబురాల్లో తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్, జెమినీ టీవీ, సీరియల్ నటులు తమ అభిమాన ప్రేక్షకులతో కలిసి నగరంలోని వివిధ ప్రాంతాల్లో దుర్గా పూజా మండపాల వద్ద సందడి చేశారు. జెమినీ టీవీ ప్రముఖ షో "కొత్తగా రెక్కలొచ్చేనా" సీరియల్ నటులు కొత్తపేటలో తమ అభిమానులతో సంతోషంగా గడపటంతో పాటు చిరస్మరణీయ క్షణాలను సృష్టించారు. ప్రకాశవంతంగా వెలిగిపోతున్న దుర్గా పూజా మండపాల వద్ద బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ, డ్యాన్స్ చేస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ, బహుమతులను అందిస్తూ, సమిష్టి స్ఫూర్తిని చాటుతూ కళాకారులు తమ అభిమానులతో ఆనందోత్సాహాలతో గడిపారు. తమ వీక్షకులతో దఢమైన బంధాన్ని పెంపొందించుకోవడానికి, ప్రతి పండుగను సంతోషకరమైన అనుభూతిగా మార్చడానికి జెమినీ టీవీ కట్టుబడి ఉంది. దసరా, బతుకమ్మ వేడుకల సందర్భంగా తమ కళాకారులను ప్రేక్షకులకు మరింత చేరువ చేసేందుకు ఛానెల్ చేస్తున్న ప్రయత్నం ఐక్యత, వేడుకల సంతోషకరమైన క్షణాలను ఆనందంగా గడిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

శంభీపూర్ రాజుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నవతెలంగాణ-దుండిగల్

ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు దసరా పండుగను పురస్కరించుకొని బుధవారం శంభీపూర్ రాజుని కలిశారు. పూల బొకేలు అందజేసి, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

మిస్ ఆంధ్రప్రదేశ్ రన్నరప్‌గా శ్వేత శర్మ గెలుపు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీఎన్ఆర్ గోల్డ్ అండ్ డైమండ్స్ సమర్పణలో నిర్వహింపబడిన మిస్ ఆంధ్ర ప్రదేశ్ యువతుల అందాల పోటీలలో పాల్గొని టాప్ త్రీ విజేతలలో ఒకరుగా తెలంగాణ రాష్ట్రం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ ,ప్రసూన నగర్ ప్రాంతానికి చెందిన చెట్లపల్లి మల్లిక శ్వేత శర్మ నిలిచారు. ఈనెల 18 న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని హొటల్ హయత్ ప్లేస్‌లో డైరెక్టర్ సతీష్ అడ్డాల పర్యవేక్షణలో ఈ అందాల పోటీలు ఘనంగా నిర్వహించారు. దీనికి గాను స్వాన్ అర్బన్ స్పా వారు బ్యూటీ స్పాన్సర్స్‌గా నిలిచారు.



అందులో మన తెలంగాణ యువతి మల్లికా శ్వేతా శర్మ తన అందాలతో, విజ్ఞతతో, అందమైన నడకతో, అక్కడి జడ్జిలను, ప్రేక్షకులను ఆకట్టుకొని మంత్ర ముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా మల్లికా శ్వేత శర్మ విజేతగా నిలిచినందుకు హాజరైన ప్రముఖులు క్రౌన్, విన్నర్ ట్యాగ్స్‌తో పాటు బహుమతి ప్రధానం చేశారు. వారం రోజులు గా ట్రైనింగ్ ,గ్రూమింగ్ కొరకు టాప్ మోడల్ అండ్ గ్రూమర్ కాత్యాయని దేవరకొండ చాలా చక్కటి నడకలను, సీక్వెన్స్‌లను ఈ అందాల భామలకు నేర్పించారు. ఈ మేరకు బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మిస్ ఆంధ్రప్రదేశ్‌గా గెలవడం తనకు మరచిపో లేని అనుభూతి అని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన ఈ గెలుపు వెనుక తల్లిదండ్రులు గీత శర్మ, సూర్యనారాయణ శర్మ సోదరుడు ప్రణయ్ తేజ, ప్రోత్సాహం ఎంతో ఉందని తెలిపారు. అనంతరం శ్రేయోభిలాషులు, మిత్రులు, పలువురు అభినందనలు తెలిపారు.

ప్రజలందరరూ సుభిక్షంగా ఉండాలి



- కె.యం. ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ సర్కిల్ -25, గాజులరామారం సర్కిల్ - 26 (ఎస్ఎఫ్ఏ) శానిటేషన్ సూపర్వైజర్లు, వివిధ కాలనీలా, బస్తీల నాయకులు, నియోజకవర్గం ప్రజలు బుధవారం రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు కె.యం. ప్రతాప్‌ను కలిసి పూల బొకే అందించి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు ఎల్లప్పుడూ అండగా ఉండి తమ సమస్యలను పరిష్కరించే దైవం కె.యం.ప్రతాపని తమను ఈ సందర్భంగా కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ మాట్లాడు తూ ప్రజలందరి జీవితాలలో సుఖసంతోషాలు వెల్లి విరియాలని, దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజ లంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి...



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో 129 డివిజన్ సూరారం బీఆర్ఎస్ మహిళా మైనారిటీ నాయకురాలు, మాజీ వార్డ్ మెంబర్ షెహనాజ్ బేగం, 127 డివిజన్ రంగారెడ్డి నగర్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు సత్తిరెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్,130వ డివిజన్ సుభాష్‌నగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నిత్యం ప్రజా సమస్యలపై రాష్ట్రంతో పాటు దేశంలో పోరాటం చేస్తుండటం, తెలంగాణలో అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులైన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ నేతలు చేరిన సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణతో పాటు దేశంలోనూ కాంగ్రెస్ పాలనే రాబోతోం దని.. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు, హామీలకు అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాముద్దీన్, జెస్సి పాల్, గణేష్, తైలం శ్రీనివాస్, గురువారెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మేం డబ్బులు తీసుకున్నామన్న ఆరోపణలు అవాస్తవం



- బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం
- తేల్చి చెప్పిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మేము డబ్బులు తీసుకున్నామన్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తమపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజక వర్గంలోని పలువురు కార్పొరేటర్లు ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. బుధవారం అల్వాల్‌లో కార్పొరేటర్ శాంతి శ్రీని వాసరెడ్డి, గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డిలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీఆం ''ఎస్ అధిష్టానం నిర్ణయం మేరకు తాము పార్టీ పటిష్టతకు పని చేస్తున్నట్లు చెప్పారు. అధిష్టానం నిర్ణయించిన మల్కాజిగిరి నియోజక వర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఆయనకు భారీ మెజారిటీ తీసుకుని వస్తామని చెప్పారు. మాకు బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం టికెట్ ఇచ్చింది. మేం పార్టీ అభ్యర్థి విజయం కోసమే పని చేస్తామని స్పష్టం చేశారు. తాము డబ్బులు తీసుకుని బీఆర్ఎస్‌లో పని చేస్తున్నామన్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఇటీవల చేసిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కిషోర్, మేకల రాము యాదవ్,ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కరం చంద్, పరమేష్ , రాజేష్ కన్నా గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ దుర్గా మాత నిమజ్జనోత్సవం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి, రంగారెడ్డి నగర్‌లోని శ్రీ దుర్గాదేవి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం రంగారెడ్డి నగర్ పురవీధుల్లో నిర్వహించిన నిమజ్జనోత్సవం శివసత్తుల, వీరభద్రుల కోలాహలం మధ్య మేళ తాళాలతో డప్పుల వాయిద్యాలతో ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ కన్వీనర్ వాసంశెట్టి దుర్గాప్రసాద్, సలహాదారులు వేంద్ర వెంకట చలపతిరావు, అధ్యక్షులు దొమ్మేటి సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి విత్తనాల భాస్కరరావు, కోశాధికారి వాసం శెట్టి వెంకటేశ్వరరావు, రెడ్డి మోహన్, కుడిపూడి నాగేశ్వరరావు, వాసంశెట్టి నాగార్జున, రాయుడు నాగరాజు, వాసంశెట్టి రాంబాబు, చొల్లంగి నరసింహమూర్తి, ఎల్లమెల్లి సుబ్రహ్మణ్యం, విత్తనాల ఆనంద్ రావు, చొల్లంగి రామకృష్ణ, కొప్పిశెట్టి మురళి, కుడిపూడి ప్రసాద్, దొమ్మేటి శ్రీను, వాసంశెట్టి సంతోష్, వాసంశెట్టి నాని, కడలి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- సూరారం సీఐ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటు న్నామని సూరారం సీఐ వెంకటేశ్వర రావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాల కవాతు నిర్వహించారు. సూరారం పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సూరారం ప్రధాన రహదారులలో కవాతు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు భరోసా కల్పించాలని లక్ష్యంతో " ఫుట్ మార్చ్ " నిర్వహించినట్లు సీఐ తెలిపారు. సూరారం సాయిబాబా చౌరస్తా నుండి కాలనీలలోని ప్రధాన కూడళ్ళ గుండా సూరారం పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. అనంతరం ఎలక్షన్ కమిషన్



సూచించిన సూచనల ప్రకారం విధులు నిర్వహించాలని కేంద్ర సాయుధ పోలీస్ బలగాలకు సూచించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇప్పటినుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఇప్పటికే పోలీసుల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతుండగా కేంద్ర బలగాల రాకతో సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో వానాల తనిఖీ రెట్టింపు ముమ్మరమయ్యాయి అని పేర్కొన్నారు.

ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన కూకట్‌పల్లి పోలీసులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రాబోయే ఎన్నికల దృష్ట్యా మూసాపేట్‌లో కూకట్‌పల్లి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బాలానగర్ అడిషనల్ డీసీపీ, కూకట్‌పల్లి ఏసీపీల ఆధ్వర్యంలో, సీఆర్‌పీఎఫ్ కూకట్‌పల్లి పోలీసు సిబ్బందితో కలిసి ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సీఐ సురేందర్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి



- **నంది కంటి శ్రీధర్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రిరాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ నంది కంటి శ్రీధర్ కోరారు. బుధ వారం వెంకటాపురం డివి జన్ బీఆర్ఎస్ కార్యకర్తల సమన్వయ సమావేశం భూదేవినగర్‌లో డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నందికంటి మాట్లాడుతూ స్థానిక ప్రజలు సీఎం కేసీఆర్ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తప్పకుండా మద్దతు ఇచ్చి, మర్రి రాజశేఖర్ రెడ్డి కి ఓటేస్తామని చెబుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ గడప గడపకు వెళ్లి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు శ్రీని వాస్, ఆశారాణి, సత్య నారాయణ,అమృత, సంతోష్, మోసిన్, ప్రభాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోంది

- **ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతోనే తెలంగాణలో అధికారంలోకి రాబోతోందని స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి మైనంపల్లి హన్మంత రావు అన్నారు. బుధవారం ఆయన నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ సొసైటీ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులతో సమావేశమైన ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఐదేండ్లుగా మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి తాను ఎంతో కృషి చేశానని, ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగించానని ఇవి గమనించి కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అందరు అండగా నిలిచి 'చేతి' గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కొరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా ఆరుగ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పార్థసారధి, ఉపాధ్యక్షులు కె.వి రావు, కార్యదర్శి శివయ్య, బీఎస్ఎన్‌రెడ్డి, ప్రకాష్ రెడ్డి, డిఫెన్స్ కాలనీ సొసైటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, యాది పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే సమస్యలు పరిష్కారం



- **కార్పొరేటర్ రావుల శేషగిరి**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజల సహాయ సహకారాలతోని గాజులరామారం డివిజన్‌లోని పలు ప్రాంతాలలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని శ్రీరాం నగర్ (ఏ) బస్తీ వాసులు, సంక్షేమ సంఘం నాయకులతో కలిసి భూగర్బ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా పూర్తి చేస్తున్నామన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా డ్రయినేజీ పనులు నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు సింగారం మల్లేష్, బస్తీ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మహేష్, ప్రధాన కార్యదర్శి రమణయ్య, కమిటీ సభ్యులు మరియాల మహేష్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం

- **కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

నవతెలంగాణ-బాలానగర్



మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ నేటి నుండి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ఎన్నికల ప్రచారాన్ని డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ నుండి ప్రారంభించనున్నారు. డివిజన్ పరిధిలోగల ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి లాంఛనంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్, బీజేపీపార్టీలను ఎటాక్ చేస్తూనే, బీఆర్ఎస్‌కు మళ్లీ పట్టం కట్టి కృష్ణారావుకు హ్యాట్రిక్ విజయం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయనున్నారు. కార్పొరేటర్లు తమ సెగ్మెంట్లలో ప్రచారంలో బిజీగా ఉండేలా షెడ్యూల్ తయారు చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన దళితబంధు, బీసీ, మైనార్టీ వర్గాలకు రూ.లక్ష సాయం, గృహలక్ష్మి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లానున్నారు. ఎన్నికల సందర్భంగా గత తొమ్మిదిన్నరేండ్లుగా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించనున్నారు. మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజలకు ఏం చేయబోతున్నా మో చెప్పనున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మించి బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందని వివరించి అవగాహన కల్పించను న్నారు. కార్పొరేటర్ సతీష్ గౌడ్ తనదైన శైలిలో ఎన్నికల ప్రచారానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని, రైతులు, మహిళలు, రైతు కూలీలకు ఆర్థిక చేయూతనిచ్చేలా కొత్త స్కీములు ఉండబోతున్నాయని ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

మతతత్వ బీజేపీకి కుత్బుల్లాపూర్‌లో ఆదరణ లేదు

- **ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సూరారం డివిజన్‌కు చెందిన బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎం.ఎస్. వాసు, బీజేపీ 130 డివిజన్ ప్రెసిడెంట్ గుబ్బల లక్ష్మి నారాయణ, బీజేపీ 130 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ఆడబళ్ళ వెంకట రత్నం, బీజేపీ ముస్లిం మైనారిటీ డివిజన్ ప్రెసిడెంట్ ఎం.డీ.అజీజ్, అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ ఎస్.కె.అనోక్, బీజేపీ క్రిస్టియన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ దారేళ్ళ రవి, బీజేపీ 130 డివిజన్ బూత్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్, ఆదర్శ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహా చారిలను బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే కే. పీ. వివేకానంద్ ఆహ్వానించారు. బీజేపీ వంటి మతతత్వ పార్టీలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భవిష్యత్తు లేదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని కోరుతూ బుధవారం 130 - సూరారం డివిజన్‌కు చెందిన బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎం. ఎస్. వాసు వారి బృందంతో ఎమ్మెల్యే వివేకానంద కలిసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, అభివృద్ధిలో పాలుపంచుకునే ప్రతి ఒక్కరికి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానం ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆహ్వానానికి సానుకూలముగా స్పందించిన ఎం.ఎస్. వాసు తన బృందంతో త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతామని తెలియజేశారు.

'దుబాయ్‌లో తెలంగాణ సంగీత హారతి'

నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మనీషా కల్చరల్ ఆర్గనైజేషన్ నిర్వహణలో ఈ నెల 28 న స్వతంత్ర భారతికి తెలంగాణ సంగీతహారతి పేరిట దుబాయ్‌లో గాన విభావరి నిర్వహిస్తునట్లు సంస్థ నిర్వహకుడు బాపు శాస్త్రి తెలిపారు. దివ్య కాంతి, ప్రశాంతి శ్వేత, ప్రగతి, మల్లేష్ , శశిధర్‌లు గాన విభావరి, చిన్నారి నైశిత నృతంలో పాలు పంచుకుంటారు. ఈ సందర్భంగా నటుడు సాయి కిరణ్, వ్యాపార వేత్త రాంకుమార్, రామచందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారి టీ.అర్. కే.రావుతో పాటు విష్ణు ప్రసాద్, డబ్బింగ్ కళాకారుడు ఆర్. సీ. ఏం.రాజు,జ్యోతిష్యుడు బుట్టె వీరభద్రదైవజ్ఞ , సత్యం ,తిరుపతి కార్యక్రమ కన్వీనర్ శ్రీనివాస్ పాల్తిలకు సత్కారం వుంటుంది. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను నటుడు సాయి కిరణ్ ఆయన నివాస కార్యాలయంలో బాపు శాస్త్రితో కలసి విడుదల చేశారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ లేఔట్‌లో దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కొలన్ నీరజ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com



సహజం గా చారిత్రక నాటకాలు రాసి ప్రదర్శించటం అంత సులువు కాదు.అందునా ఇటీవలి కాలంలో అందరికీ తెలిసిన మహనీయుల జీవిత చరిత్ర లను నాటక రూపంలో ప్రదర్శించి మెప్పించడం అరుదు.అలాంటి అరుదైన ప్రదర్శనలు మధురం, కళా విపంచి సాంస్కృతిక సేవా సంస్థల నిర్వహణలో భాస్కరుని సత్య జగదీష్ గొప్ప ప్రయోగం చేశారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై సోమ మంగళ వారం విఖ్యాత గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రముఖ నటుడు కాంతా రావు ల జీవిత చరిత్రలు నాటక రూపం లో భాస్కరుని సత్య జగదీష్ రాసి దర్శకత్వం వహించగా సాయి సంతోషి నాట్య మండలి(స్టేషన్ ఘనా పూర్)సురభి కళా కారులు ప్రదర్శించారు. ప్రధాన పాత్రధారుల ఎంపిక లో దర్శకుడు జాగ్రత్త వహించినందున నాటకాలు రక్తి కట్టాయి.ప్రత్యేకించి ఘంటసాల పాత్రధారి, కాంతా రావు పాత్రధారి ఆ పాత్రలకు సరిపోయారు. రెండు నాటకాల్లో నూ ఘంటసాల పద్యాలు పాటలు ఉపయోగించుకున్నారు.. సంస్థల నిర్వాహకులు కిన్నెర రఘురాం, వంశీ రామ రాజు నటుడు డాక్టర్ అక్కిరాజు సుందర రామ కృష్ణ, రచయిత్రి డాక్టర్ కృష్ణ కుమారి, కవి డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, కళ పత్రిక సంపాదకులు రఫీ తదితరులు నాటకాన్ని ఆద్యంతం వీక్షించి సత్య జగదీష్ ప్రయత్నాన్ని అభినందించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వీ.రమణ పాల్గొని మాట్లాడుతూ ఇరువురు ఆధునిక కాలం ప్రముఖులైన వారి జీవిత కథను నాటకం ప్రదర్శించటం సాహస మన్నారు దర్శకుడు నటీనటులు కృషిని ప్రశంసించారు. కళా విపంచి సంస్థ స్థాపకుడు బొప్పన నరసింహారావు అతిథి సత్కారం చేశారు.

నవతెలంగాణ-కల్చరల్

కాంగ్రెస్‌కు జన నీరాజనం



- గడప గడపకు యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన
- మంత్రి మల్లారెడ్డివి హామీలే తప్ప అమలు లేదు
- ఎన్నికల్లో మల్లారెడ్డికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలి
- కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ ఎమ్మెల్యేగా,రాష్ట్ర మంత్రిగా చామకూర మల్లారెడ్డి పాలనలో విఫలం అయ్యారని హామీలు ఇవ్వడమే కానీ ఆమలు చేసిన ఘటనలు లేవని అందుకే వచ్చే ఎన్నికలలో మల్లారెడ్డికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం బోడుప్పల్ నగరంలో నగర పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా 26,27 వ డివిజన్లలో ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని తెలియజేశారు. వారు మాట్లాడుతూ మల్లారెడ్డి కేవలం మాటలకే పరిమితం అయ్యారని విమర్శించారు. ఈ ఐదేండ్ల కాలంలో ఓట్లేసి గెలిపించిన బోడుప్పల్ ప్రజలకు మల్లారెడ్డి ఏం చేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే నిధుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకరాని దద్దమ్మ మల్లారెడ్డి అని అన్నారు.అబద్దాలను గట్టిగా చెప్తే నిజాలు అవుతాయనే భ్రమలో మల్లారెడ్డి ఉన్నాడని బోడుప్పల్ ప్రజలు చాలా చైతన్యవంతమైన ప్రజలని అందుకే అబద్దాలు చెప్పే మల్లారెడ్డికి తగిన విధంగా బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, ప్రధాన కార్యదర్శులు,సీనియర్ నాయకులు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు,యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్ బీసీ సెల్,మహిళా, మైనారిటీ సెల్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ధీరవత్ రాముల బాయ్ కుటుంబానికి బీఎల్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం, మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్‌కు చెందిన ధీరవత్ రాముల బాయ్ మతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు అశోక్, సంపత్, వెంకటేష్, గణేష్, దీపక్ సింగ్ బాధిత కుటుంబం ఇంటికి వెళ్లిపరామర్శించి బీఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయంగా రూ. 10 వేలు అందజేయడం జరిగింది.గొప్ప మానవతావన్ని చాటుకున్న బండారి లక్ష్మా రెడ్డి కి తమ కుటుంబం ఎల్లవేళలా రుణపడి ఉంటామని వారు తెలిపారు.

సోషల్ మీడియా ప్రచారకర్తలకు కీలక సూచనలు



నవతెలంగాణ-కాప్రా

కాప్రాలోని బండారి లక్ష్మారెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారకర్తల సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా తిప్పికొట్టాలని, కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను, సంక్షేమ పథకాలను, అభివద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, సోషల్ మీడియాలో పోస్టుల ద్వారా స్పష్టంగా వివరించాలని, ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలను ఎప్పటికప్పుడు ఎలా తిప్పి కొట్టాలనే అంశాల పట్ల దిశా నిర్దేశం చేశారు.

మేడ్చల్‌లో లక్ష మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుంది

- ఏ బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-శామీర్ పేట

మేడ్చల్‌లో లక్ష మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుందని మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం తూంకుంట మున్సిపల్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపల్ కేంద్రంలోని మొగుళ్ల వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఈ నెల 27న మధ్యాహ్నం 2 గంటలకు తూంకుంట మున్సిపాలిటీ, మేడ్చల్, శామీర్ పేట, మూఢుచింతలపల్లి మండలాల కాంగ్రెస్ కార్యకర్తల విస్తత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ లు హాజరవుతారని కాబట్టి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.



బీఆర్ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండలంలోని పూడూరు,రాజబోల్లారం గ్రామాల బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీలను బుధవారం మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్టు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. బుధవారం మీడియా సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కషి చేయాలని పిలపునిచ్చారు.ఆయా గ్రామాలలో ఎర్పాటు చేసిన బూత్ కమిటీలు గడప గడపకు తిరుగి ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దయానంద్ యాదావ్ ,ప్రధాన కార్యదర్శి సుదర్శన్,యూత్ అధ్యక్షులు హరత్ రెడ్డి,సర్పంచ్ బాబు యాదవ్,ఎంపీటీసీ రఘు, మలోత్ అంకిత రవి,మాజీ సర్పంచ్ కోలా వెంకటేష్,మాజీ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,పీఎసిఎస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మేకల బాలు,గ్రామ శాఖ అధ్యక్షుడు కష్ణ,ఉప సర్పంచ్ వెంకటేశ్,నాయకులు రాజమల్లారెడ్డి, మహేష్, కష్ణ, నారాయణ, బిక్షపతి,రాకేష్,మోహన్ బాబు, శ్రీనివాస్, భాస్కర్, రాములు,లక్ష్మీ నారాయణ,శేఖర్ రెడ్డి, రమేష్, వెంకట్, లడ్డు,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో 'హార్స్ పవర్ స్పోర్ట్స్ లీగ్'

నవతెలంగాణ-సిటీబ్యూరో



దేశంలోనే మొట్ట మొదటి సారిగా హార్స్ పవర్ స్పోర్ట్స్ లీగ్‌కు హైదరాబాద్ వేదిక కానుంది. ఇందుకు సంబంధించి ప్రీ లాంచ్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. పూర్వకాలం నుంచి నేటి వరకు గుర్రాలకు, మానవులకు ఉన్న అవినావభావ సంబంధాన్ని ఈ తరం యువతకు, అన్ని రకాల ప్రజలకు తెలియచేసే ఉద్దేశంతో మొట్ట మొదటిసారిగా ఈ వినూత్న స్పోర్ట్స్ లీగ్ నిర్వహి స్తున్నామని సురేష్ పాలడుగు తెలిపారు. ఈ లీగ్‌కి సంబందించిన పూర్తి వివరాలు నవంబర్‌లో ప్రకటించనున్నారు. ఈ లీగ్ ప్రతి ఆరు నెలలకోసారి దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ప్రధాన రేస్ క్లబ్‌ల అనుబంధంతో కలిసి నిర్వహిస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు చూసేందుకు వీలుగా వారాంతాల్లో మాత్రమే నిర్వహిస్తామని చెప్పారు. హైదరాబాద్ రేస్ క్లబ్ చైర్మెన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ హార్స్ పవర్ స్పోర్ట్స్ లీగ్ హైదరాబాద్ నుంచి ప్రారంభం అవడం అనేది గొప్ప విషయం అన్నారు. ఇది గుర్రాలకు, మానవులకున్న వేల ఏండ్ల అనుబంధాన్ని, దేశ అశ్వాల ఘన చరిత్ర నేటి సమాజానికి చూపించడం, గుర్రపు స్వారీ ఒక జూదం కాదని తెలిపే ప్రయత్నం అని చెప్పారు. మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల రూపంలో ఈ గుర్రపు ఆటలకు కొంత వెసులబాటు కల్పించి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీఎస్ఎల్ చైర్మెన్, మేనేజింగ్ డ్కెరెక్టర్ సురేష్ పాలడుగు, హైదరబాద్ రేస్ క్లబ్ చైర్మెన్ సురేందర్ రెడ్డి, ట్రిపుల్ క్రౌన్ మీడియా ఇంక్ అధిపతి అల్జాండ్రో జేమ్స్ చింగ్బియన్ (ఫిలిప్పీన్), హెచ్‌పీఎస్ఎల్‌డైరెక్టర్ ఆపరేషన్స్ సిరాజ్ అట్టారి పాల్గొన్నారు.



నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం

8

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

కేసీఆర్ అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలి

- ప్రపంచంలోనే అత్యంత అవినీతిపరుడు కేసీఆర్
- సోషలిస్ట్ పార్టీ అఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రమోని పురుషోత్తం
- గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ధర్నా



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

లక్షల కోట్ల రూపాయలతో నిర్మాణం చేసిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ 19, 20, 21 పిల్లర్ కుంగిపోవడంతో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి బట్టబయలైందని, నీటి పారుదల ప్రాజెక్టులు, నిర్మాణాలను కేవలం అవినీతి ప్రయోజనం కోసమే చేపట్టి సీఎం కేసీఆర్ ప్రపంచంలోనే అత్యంత అవినీతిపరుడుగా మారాడని సోషలిస్ట్ పార్టీ అఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రమోని పురుషోత్తం ఆరోపించారు.సీఎం కేసీఆర్ అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం గన్ పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద సోషలిస్ట్ పార్టీ తెలంగాణ శాఖ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలు ఏవి సక్రమంగా అమలు చేయలేదని, ప్రజలకు రైతులకు ఎలాంటి లాభదాయకం లేని నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మాణాలను చేపట్టి లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుంగిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజిని సందర్శించడానికి వెళ్లిన ఎస్.పి.ఐ నిజ నిర్ధారణ బందాన్ని ప్రాజెక్టు వెలుపలే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు .సీఎం కేసీఆర్ నియంతృత్వ ఒంటెద్దు పోకడలతో తెలంగాణ ప్రజలకు నీళ్ల, నిధులు, నియామకాలు దక్కకుండా పోయాయని మండిపడ్డారు. అత్యంత అధ్వాన్నంగా, బలహీనంగా మారి కాళేశ్వరం ప్రాజెక్టు శిథిలావస్థకు చేరుకోవడం సిగ్గుచేటన్నారు.నీటిపారుదల ప్రాజెక్టులలో అవినీతి, అక్రమాలను ఎత్తి చూపిస్తూ ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం సోషలిస్ట్ పార్టీ అఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.రాజేష్ మాట్లాడుతూ ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఎమ్మెల్సీ కవితను, నీటి ప్రాజెక్టుల నిర్మాణాలలో భారీ అవినీతికి పాల్పడ్డ సీఎం కేసీఆర్ లపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.రాజకీయ అవినీతిపరులను మోడీ ప్రభుత్వం కాపాడుతుందా అన్న అనుమానం కలుగుతుందన్నారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.అన్ని ప్రభుత్వ శాఖల్లో విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడ్డ కేసీఆర్ పై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సిట్టింగ్ జడ్జీలచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అనవసరమైన ప్రాజెక్టుల ముసుగులో అవినీతికి పాల్పడ్డ సీఎం కేసీఆర్ కు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రావుల ఝాన్సీ, మేడ్చల్ జిల్లా కార్యదర్శి మారం రామస్వామి, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.కె ఆదాం, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి యార్లగడ్డ సాయిబాబా, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎం.పాండు నాయక్, మెదక్ జిల్లా కార్యదర్శి నరసింహ, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి వెంకటయ్య, సిద్దిపేట జిల్లా కార్యదర్శి పి.బాబు, సిరిసిల్ల జిల్లా కార్యదర్శి దేవరాజ్, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు జరీనా బేగం, బి.సుజాత, మీనా, సంధ్యారాణి, రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బండారి లక్ష్మారెడ్డికి వాసవి మిత్రమండలి మద్దతు

నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ప్రజల నుంచి మద్దతు పెరుగుతున్నది. తాజాగా ఉప్పల్ నియోజకవర్గం వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారు బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. పజాసేవే లక్ష్యంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గంలో ఎవ్వరికి ఏ అపదవచ్చినా కొండంత అండగా ఉంటూ ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు బండారి లక్ష్మారెడ్డి వెంటే తాముంటామని, ఉప్పల్ నియోజకవర్గంలో అభివద్ధి జరగాలంటే అది బీఅర్ఎస్ పార్టీతోనే సాధ్యం అంటూ, కారు గుర్తుకు ఓటు వేసి అత్యంత భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త, ప్రధానకార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి గంప కష్ణ గుప్త, బాచెల్లి నవీన్ గుప్త, నంగునూరి అశోక్ గుప్త, బెలిదే భగవాన్ గుప్త, ఏచురి నాగేశ్వరరావు గుప్త, చందా సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

పరమేశ్వర్‌రెడ్డికి నామినేషన్ ఖర్చుకు రూ. 10వేలు అందజేసిన జమ్మిగడ్డ వాసులు



- జమ్మిగడ్డలో పరమేశ్వర్ రెడ్డికి హారతి పట్టిన మహిళలు

నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డికి కాప్రా సర్కిల్లో ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డలో బుధవారం పరమేశ్వర్ రెడ్డి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా జమ్మిగడ్డ వాసులు పాకాల రాజు, ఆనంద్ ,షేకర్ ,శ్రీనివాస్ ,స్వామి ,నర్సింహా ,కిరణ్ ,సుందీప్ గౌడ్ ,తదితరులు పరమేశ్వర్ రెడ్డికి నామినేషన్ ఖర్చులకు 10 వేల రూపాయలు అందచేసి అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే ఆయనకు మహిళలు హారతి పట్టారు.

సికింద్రాబాద్‌లో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద గల నవకేతన్ కాంప్లెక్స్ భవనంలో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నవకేతన్ కాంప్లెక్స్ లోని సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మూడు ఫైర్ ఇంజన్స్ సహాయంతో మంటలు అర్పివేశారు. ఏడీఎఫ్ఓ ధనుంజన రెడ్డి మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్‌తో సెల్లార్‌లో ఉన్న కేబుల్స్ నుంచి ఫైర్ యాక్సిడెంట్ జరిగినట్టు పేర్కొన్నారు. సెల్లార్ నుంచి ఎనమిదో ఫ్లోర్ వరకు ఉన్న కేబుల్ వైర్లు కాలిపోయినట్టు తెలిపారు.. మంటలను కాంప్లెక్స్ సిబ్బంది కొద్దిగా ఆర్పే ప్రయత్నం చేయడం వల్ల మంటల ప్రభావం అంత పెద్దగా కాలేదని, త్వరగా మంటలు అదుపులోకి వచ్చినట్టు ఆయన చెప్పారు.

ఓటర్లకు రూట్ మ్యాప్‌లు

(మొదటి పేజీ తరువాయి)

రిటర్నింగ్ అధికారులు తమకు కేటాయించిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో సెక్టోరియల్ అధికారుల ద్వారా అవసరమైన మరమ్మతులు చేయిస్తున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్దేశించిన ఓటర్లు దాటితే ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లు ఓటరు జాబితాలో తమ పేర్లను రీ-చెక్ చేసుకోవడానికి కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.

ప్రతీ ఇంటికి ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు

ఓటర్లు ఎలాంటి గందరగోళానికి గురికాకుండా తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేవిధంగా జీహెచ్ఎంసీ అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బీ.ఎల్.ఓల ద్వారా ప్రతీ ఇంటికి ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను పంపిణీ చేయనున్నారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లో ఓటరు ఎలక్టోరోల్ సీరియల్ నెంబర్, పోలింగ్ తేదీ, పోలింగ్ స్టేషన్, సమయంతో కూడిన సమాచారం ఉంటుంది. గతంలో రాజకీయ నాయకుల ద్వారా ఓటరు స్లీప్‌లు పంపిణీ జరిగినట్టు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ సారీ అలా జరగకుండా చర్యలు తీసుకున్నారు. బీఎల్‌ఓల ద్వారానే స్లిప్‌లను పంపిణీ చేస్తారు. ఒక వేళ బీఎల్ ఓలు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులు కఠిన చర్యలు తీసుకోనున్నారు. పోలింగ్ రోజు ఏ.ఎస్.డి జాబితాలో ఉన్న ఓటరు పోలింగ్ కేంద్రానికి వచ్చినచో సరైన డాక్యుమెంట్లను పరిశీలించి ఓటు హక్కు కల్పిస్తారు.

పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి : జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్

రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల ఏర్పాట్లపై డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టితో కలిసి రిటర్నింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలైన ర్యాంప్‌లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రభుత్వ ప్రయివేటు స్థలాల్లో పార్కింగ్ సౌకర్యం స్థలాన్ని గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్, ఖైరతాబాద్ ఆర్.ఓ, జోనల్ కమిషనర్ వెంకటేష్ దొత్రె, యాకత్ పుర ఆర్.ఓ వెంకటచారి, కంటోన్మెంట్ సీ..ఇ.ఓ మధుకర్ నాయక్, అడిషనల్ కమిషనర్ ఎలక్షన్స్ శంకరయ్య, ఆర్‌వోలు నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేపై ఎమ్మెల్యే దాడి

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో వందల ఎకరా లు కుత్బుల్లాపూర్‌లో కబ్జాలు అయ్యాయని కూన శ్రీశైలం గౌడ్ విమర్శలు గుప్పించారు. ఒక్కసారిగా సహనం కోల్పోయి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్.. కూన శ్రీశైలం గౌడ్ పై దాడి చేశాడు. గొంతు నిలిమే పక్కకు తోశా డు. ప్రోగ్రాం నిర్వహిస్తున్న టీవీ యాంకర్స్, పోలీసులు, ఆపడానికి ప్రయత్నించారు. ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం కార్య కర్తల్లో నెలకొంది. బీఆర్ఎస్ బీజేపీ వర్గాలకు చెందిన నేతలు ఒకరిపై ఒకరు కుర్చీలు విసురుకున్నారు. పోలీసులు కలగజే సుకొని ఇరువురు అభ్యర్థుల అనుచ రులను చెదరగొట్టారు. డిబేట్‌లో రాజుకున్న ఈ గొడవ ఎంతవరకు దారితీ స్తుందో ఏ పరిణామాలను కలిగిస్తుందో అని సామాన్య కార్యకర్తలు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

'మ్యాన్ హోల్ మరమ్మతులు చేపట్టాలి'



వతెలంగాణ - హయత్ నగర్

మ్యాన్ హోల్ మరమ్మతులను వెంటనే చేపట్టాలని కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం హయత్ నగర్ డివిజన్‌లోని పద్మావతి కాలనీలో కృంగిన పోయిన మ్యాన్‌హోల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ మ్యాన్ హోల్ కృంగి నెలలు గడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ సంబంధిత అధికారులు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, వాటర్ వర్క్స్ అధికారులు సిబ్బంది, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిళ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మహిళలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు. కంటి ముందు అభివృద్ధి కనిపిస్తుందని, ప్రతినిత్యం అందరికీ అందుబాటులో ఉంటున్నానని..మరోసారి ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, మాధవి, యాదమ్మ, సోనీ, అనురాధ, జయమ్మ, ఇందిరా, సువర్తమ్మ, రుకియా, సైదా, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సబిత్మను కలసిన మైనార్టీ సోదరులు



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు కైసర్ బాం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని కొనియాడారు. మంత్రి సబిత ఇంద్రారెడ్డి సహకారంతో మహేశ్వరం నియోజక వర్గానికి కోట్లాది రూపాయలు విడుదలైనట్టు తెలిపారు. ఆ ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. మైనార్టీల అభివృద్ధికి మంత్రి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. జల్‌పల్లి మున్సిపల్ ఉపాధ్యక్షులు అబ్దుల్లా బిన్ గాలిబ్ ఉన్నారు.

మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-హయత్‌నగర్

మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం..ఎల్బీనగర్ చింతల కుంటలో నివాసం ఉంటున్న విజయ్ గౌడ. తన కుమారుడు అయిన దేవేందర్ గౌడతో ఆయన కలిసి ఉంటున్నాడు. మతి స్థిమితం లేని విజయ్ గౌడ ఇంట్లో తెలియకుండా 22 మార్చి 2023న వెళ్ళిపోయాడు. ఇప్పటికీ అతని ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో అతని కుమారుడు దేవేందర్ గౌడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



కుల, మత, ప్రాంతాల తేడా లేకుండా తెలంగాణ సంప్రదాయం, సంస్కృతి ప్రాముఖ్యతను తెలియపరిచే విధంగా అలాయ్ బలాయ్ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గత పదిహేడు సంవత్సరాలుగా బండారు దత్తాత్రేయ చేపట్టిన అలాయ్ బలాయ్ కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రావును చీపురు రాజారావు బేతరి రాజ్ కుమార్ తదితరులు కలుసుకున్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్

28న తారామతి బారాదరిలో నాట్యతోరణం

- కూచిపూడి, భరతనాట్యం, మోహిని అట్టం, ఒడిస్సి, కథక్, పేరిణి నృత్యాల ప్రదర్శన
- ప్రవేశం అందరికీ ఉచితం
- ముఖ్య అతిథిగా ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారతదేశానికి చెందిన పురాతనమైన, అంతరించిపోతున్న నాట్యరీతులకు పునర్ వైభవం కల్పించేందుకు టెక్నాలజీ, సోషల్ మీడియాల ద్వారా కషి చేస్తున్న సంస్థ.. అమత కల్చరల్ ట్రస్ట్. ఈ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన నగరంలోని ప్రముఖ కళావేదిక తారామతి బారాదరిలో గల కేళిక ఇండోర్ ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నాట్య తోరణం-2023 పేరిట నత్య కార్యక్రమాన్ని నిర్వహినస్తున్నారు. కూచి పూడి, భరత నాట్యం, మోహిని అట్టం, ఒడిస్సి, కథక్‌లతో పాటు.. ప్రముఖ నాట్య గురువు కళాకష్ణ బందం పేరిణి శివతాండవం కూడా ప్రదర్శిస్తారు. ఈ అన్ని రకాల నాట్యరీతులను వాటిలో లబ్ధప్రతిష్ఠులైన గురువుల మార్గదర్శకత్వంలో వారి బందాలు ప్రదర్శిస్తాయి. ఇందులో ప్రవేశం పూర్తిగా ఉచితం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ హాజరవుతారు. మహిళా సంరక్షణ విభాగం డీఐజీ సుమతి, డాక్టర్ అనురాధ జొన్నలగడ్డ, కళారత్న డాక్టర్ వనజా ఉదయ్, చావలి బాల త్రిపుర సుందరి తదితరులు కూడా పాల్గొంటారు. హైదరాబాద్ క్లాసికల్ డ్యాన్స్ ఫెస్టివల్ పేరుతో 2-3 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమం ద్వారా సంప్రదాయ నాట్య రూపాల విశిష్టతను చాటిచెప్పే అవకాశం కలగజేస్తామని అమత కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ భార్గవి పగడాల అన్నారు. అమత కల్చరల్ ట్రస్ట్ మూడో వార్షికోత్సవ కార్యక్రమమైన నాట్య తోరణం- 2023 ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులైన డ్యాన్సర్ల కళాప్రదర్శన వీక్షించే అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. నత్యాన్ని వత్తిగా అవలంబించే వారికి తమ ట్రస్టు స్కాలర్‌షిప్‌లను అందజేస్తోందని భార్గవి తెలిపారు. సంప్రదాయ నత్య అంశాలను భద్రపరచడం, ప్రోత్సహించడం కోసం అమత కల్చరల్ ట్రస్ట్ ఎంతో కషి చేస్తోందన్నారు. ఈ రంగంలో ఉత్సాహవంతులైన యువతను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తున్నట్టు భార్గవి చెప్పారు.





వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ - సంతోష్ నగర్

ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోఆర్డినేటర్ ఆంజనేయులు అన్నారు. యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ వినయ్ నగర్ పరిధిలోని గణేష్ ఆలయంలో మాక్స్ విజన్ ఆస్పత్రి సూపర్ స్పెషలిస్ట్ వైద్యుల ఆధ్వర్యంలో ఆలయం వద్ద కంటి వైద్య శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు దినేష్, సందీప్, యువకులు, నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోస్టన్ లివింగ్‌లో దాండియా ధమాకా



నవతెలంగాణ-సిటీబ్యూరో

బోస్టన్ లివింగ్, హైదరాబాద్ నడిబొడ్డున డైనమిక్ కో-లివింగ్ స్పేస్, అద్భుతమైన దాండియా నైట్ జరుపుకున్నారు. ఇది దాండియా లయబద్ధమైన దరువులు, సాంస్కతిక వైభవం, రుచికరమైన పండుగ ఆహారంతో నిండిన మంత్రముగ్ధులను చేసే సాయంత్రం. ఈ కార్యక్రమం భారతీయ సంస్కతిని జరుపుకుంది, నత్యం, సంగీతం ఆనందంలో వివిధ వర్గాలను ఏకం చేసింది. నివాసితులు ఉత్సాహభరితమైన, రంగురంగుల వేషధారణలతో సాంప్రదాయ నత్యరూపమైన దాండియా రాస్ దరువులకు మెలికలు తిరుగుతూ ఉల్లాసకరమైన అనుభూతిని పొందారు. మంత్రముగ్ధులను చేసే నత్య ప్రదర్శనలతో పాటు, సహ-జీవన ప్రదేశంలోని నివాసితులు విస్తత శ్రేణి ప్రాంతీయ ప్రత్యేకతలను కలిగి ఉన్న పండుగ ఆహారాన్ని ఆహ్లాదకరమైన వ్యాప్తికి అందించారు. సహ-నివసించే ప్రదేశాలో ఇలాంటి సంఘటనల లక్ష్యం, నివాసితులను ఒకచోట చేర్చి, సాంస్కతిక మార్పిడిని ప్రోత్సహించడం, సంగీతం నత్యం ఆనందాన్ని జరుపుకునే చిరస్మరణీయ అనుభవాలను సష్టించడం.

ఎన్‌బీటీ నగర్ సెట్విన్‌లో శిక్షణ కోర్సులు

నవతెలంగాణ - ధూల్ పేట్

యువతీ యువకులకు ఎన్‌బీటీనగర్‌లో తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ (సెట్విన్) ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో శిక్షణ అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎన్‌బీటీనగర్ శాఖ ఇంచార్జి, కో ఆర్డినేటర్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ బ్యూటీషన్, అడ్వాన్స్ బ్యూటీషన్, గార్మెంట్ మేకింగ్, ప్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్ వంటి కోర్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల చివరి వరకు దరఖాస్తులు స్వీకరించి, నవంబర్ 1వ తేదీ నుండి శిక్షణా తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. బంజారా హిల్స్ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9290438722, 9948342282 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్

గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

నాగోల్ పోలీసులకు పట్టుబడిన అక్రమ మద్యం



నవతెలంగాణ -నాగోల్

నాగోల్ చౌరస్తాలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం నాగోల్ పోలీసులకు అక్రమంగా విక్రయిస్తున్న 24 మద్యం సీసాలు పట్టుబడ్డాయి. నాగోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బుధవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో నాగోలు చౌరస్తాలో తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో నాగోల్ ప్రాంతానికి చెందిన రామకృష్ణ, ఒడిస్సాకు చెందిన మనోజులు వైట్ అండ్ బ్లాక్ 24 మద్యం సీసాలు, 18 లీటర్ల మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఎలాంటి అనుమతి లేకుండా విక్రయిస్తున్న 49 వేల పైచిలుకు మద్యాన్ని స్వాధీనం తీసుకున్నారు. తర్వాత కేసు నమోదు చేసినట్లు నాగోల్ పోలీసులు తెలిపారు.

పెద కొండయ్యకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ ఐటీఐ కాలేజీ మల్లేపల్లిలో అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్‌గా(ఔట్‌సోర్సింగ్ విధానం) పనిచేసిన నూకతోటి పెద కొండయ్యను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆల్ ఇండియా వికలాంగుల సమస్యల పోరాట సంఘం ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.దత్తాత్రేయ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తన ఉద్యోగం తనకు ఇవ్వాలంటూ కోరుతూ ఐటీఐ కాలేజీ మల్లేపల్లి ప్రాంగణంలో 59 రోజులుగా నిరహార దీక్ష చేస్తున్న పెద కొండయ్యను ఆయన బుధవారం పరామర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ దళిత ఉద్యోగి పెద కొండయ్యకు తక్షణమే న్యాయం చేయాలని, పదేండ్లుగా ఇవ్వాల్సిన వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువెళ్లిన ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం అని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.మురళి, మహేంద్రవర్మ, కె.ప్రసాద్, అఖిల్ పాల్గొన్నారు.

నాంపల్లిలో అలాయ్ బలాయ్

నవతెలంగాణ- బడంగ్‌పేట్

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బుధవారం నిర్వహించిన తెలంగాణ సంస్కృతి- సంప్రదాయాలకు అద్దంపట్టే అలాయ్- బలాయ్ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేపట్టినట్లు గుర్తుచేశారు. అనంతరం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో



ఆయన స్వరాష్ట్ర వంటకాల రుచి చూశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మేడ్చల్

ఎమ్మెల్యే టికెట్‌ను బీసీలకు కేటాయించాలి



- బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి నూనెముంతల రవీందర్‌గౌడ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ సారి బీజేపీ మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ తనకు గానీ, ఇతర బీసీలకు గానీ కేటాయించాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి నూనెముంతల రవీందర్‌గౌడ్ కోరారు. జిల్లా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మేడ్చల్ నియోజకవర్గంలో బీజేపీ 20 ఏండ్లుగా రెడ్డిల కబంధ హస్తాల్లో నడుస్తుందన్నారు. పెద్ద ఎత్తున బీసీ సామాజికవర్గం, ఎస్సీ, ఎస్టీలు ఉన్నా నియోజకవర్గంలో పార్టీ పదవులు, పార్టీ నుంచి వచ్చిన నామినేటెడ్ పదవులు కానీ రెడ్డి సామాజిక వర్గానికే ఇచ్చినట్టు తెలిపారు. ఇప్పుడు బీజేపీ తెలంగాణలో బీసీ వాదం తీసుకున్న నేపథ్యంలోబీసీ వర్గానికి మేడ్చల్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని పార్టీ, పార్టీ పెద్దలు ఎమ్మెల్యే ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని కోరుతున్నట్టు తెలిపారు. తాను బీజేపీలో 15 ఏండ్లుగా పని చేస్తున్నట్టు తెలిపారు. పార్టీలో ఎన్నో రకాల పదవులు తీసుకుని ప్రతి పదవికీ తన వంతు కషి చేసినట్టు తెలిపారు. తాను గతంలో గుర్రంపోడు పోరాటంలో సుమారు 40 రోజులు జైలుకు వెళ్లినట్టు గుర్తు చేశారు. ప్రతి పార్టీ పోరాటంలో ముందున్నానని, సుమారు తనపై 35 నుంచి 40 కేసులు నమోదైనట్టు తెలిపారు. పార్టీ కోసం అనునిత్యం పని చేస్తున్న తనను బీసీ బిడ్డగా మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. ఈ విషయంలో పార్టీ పెద్దలు ఆలోచించి తనకు, లేదా బీసీలకు మేడ్చల్ టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి, బీజేవైఎం మూడు చింతలపల్లి అధ్యక్షులు వేణుగోపాల్ పాల్గొన్నారు.



బాబా టెక్స్‌టైల్ మెషినరీ ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

అమీర్‌పేట్‌లో బాబా టెక్స్‌టైల్ మెషినరీని సినీనటి లహరి షారి ప్రారంభించి మాట్లాడారు. బాబా టెక్స్‌టైల్ మెషినరీ ఇంత పెద్ద కంపెనీ హైదరాబాద్‌కి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంబ్రాయిడరీ ద్వారా మహిళలు తన స్వతహాగా ఎదుగుతున్నారు అని టెక్స్‌టైల్ పరిశ్రమలో మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంబ్రాయిడరీ మెషీన్లు, బాబా టెక్స్‌టైల్ మెషినరీ ఉత్పత్తి శ్రేణి ప్రత్యేకత అన్నారు. తమ వ్యాపారాలను స్థాపించడానికి, ఆర్థికంగా ప్రయత్నించే మహిళా వ్యాపారవేత్తలు, మహిళల ఎదుగుదలకు ఈ ఎంబ్రాయిడరీ మిషన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. త్వరలో హాష్ టాగ్ ఏపీ 31 మూవీ, వరుణ్ తేజ్ మూవీస్‌లో నటించనున్నట్టు తెలిపారు. బాబా టెక్స్‌టైల్ మెషినరీ బిజినెస్ హెడ్ కేశవ్ అగర్వాల్ మాట్లాడుతూ నగరం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, వ్యాపారాభివద్ధికి ఎంతో అనుకూలమైన ప్రాంతం అన్నారు. కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ యంత్రాలు పెరుగుతున్న డిమాండ్ కారణంగా ప్రముఖ బాబా టెక్స్ టైల్ మెషినరీ సంస్థ రాష్ట్రంలో తొలి శాఖను హైదరాబాద్‌లో ప్రారంభించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తున్న కారణంగానే రాష్ట్రంలో మొట్టమొదటి శాఖను ప్రారంభించినట్టు కేశవ్ అగర్వాల్ తెలిపారు. తద్వారా ఇక్కడి ప్రజలకు తమ ఉత్పత్తులను మరింత చేరువ చేసే అవకాశం కలుగుతుందన్నారు. దేశంలో ఇప్పటికే ఎనిమిది స్టోర్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఇదే తొలిస్టోర్ అని పేర్కొన్నారు. కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ మెషిన్, జాక్వర్డ్‌తో కూడిన రేపియర్ లూమ్, ఫ్లాట్ నిట్టింగ్ మెషిన్, హాట్‌ఫిక్స్ సెక్విన్ సబ్‌టైల్ డిజిటైల్ మెషిన్, స్పాంగిల్ మెషిన్, స్పాంగిల్ మెషీన్ వంటి విస్తతమైన శ్రేణి ఉత్పత్తులు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. వినియోగదారుల సంతప్తికి అనుగుణంగా అద్భుతమైన నాణ్యమైన ఉత్పత్తులను అందించడమే తమ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థకు సంబంధించిన డైరెక్టర్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని ఆశీర్వదించిన ముస్లిం మత పెద్దలు



నవతెలంగాణ- బడంగ్ పేట్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తిరుగులేని విజయం సాధించడం ఖాయమని పహాడి షరీఫ్ దర్గా ముస్లిం మత పెద్దలు ఆశీర్వదించారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీలోని పహాడి షరీఫ్ దర్గాలో సకాలంలో సీసీ రోడ్లు, తాగునీటి సమస్యలు, షెడ్ల నిర్మాణం పూర్తి చేశారని కొనియాడారు. దర్గా సాక్షిగా 115 కుటుంబాలు పూర్తిగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి విజయానికి తోడ్పడుతామని హామీ ఇచ్చారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ రిప్రజెంట్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బుజ్జగింపులు షురూ!



- టికెట్ రాని నేతల అలక
- రంగంలో దిగిన కాంగ్రెస్ ముఖ్యనేతలు
- అసంతృప్త, అసమ్మతి నాయకులతో చర్చలు
- భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత అంటూ హామీతో.. ఓ కొలిక్కి!



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్టానం పదిరోజులు కిందట అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. మరోవైపు ఎన్నికలకు సమయం ముంచుకొస్తున్న ఈ తరుణంలో అలిగిన నేతలు పార్టీ ప్రచార కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో పార్టీలోని అసంతృప్త నేతలపై కాంగ్రెస్ పార్టీ దృష్టిసారించింది. ఆపై వారిని బుజ్జగించే పనిలో పడింది. అంతేగాక పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ, నామినేటేడ్ వంటి పదవులు ఇస్తామని భవిష్యత్తుపై భరోసా కల్పిస్తూ.. వారిని దారికి తెచ్చుకునే ప్రయత్నాలు సాగిస్తోంది. ముఖ్యంగా తొలి జాబితాలో గ్రేటర్‌లో కాంగ్రెస్ టికెట్ దక్కని అసమ్మతిని ఓ కొలిక్కి తీసుకువస్తున్నారు. అలకబూనిన నేతల ఇంటికి ముఖ్యనేతలు వెళ్లి వారితో చర్చలు జరుపుతూ.. వారిని తిరిగి పార్టీతో మమేకం చేస్తున్నారు.



ఇదిలావుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గోషామహల్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి బరిలో నిలువాలని మెట్టుసాయి కుమార్ ఆశపడ్డారు. కానీ ఆయనకు అధిష్టానం టికెట్ ఇవ్వలేదు. ఈ స్థానాన్ని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎం.సునీతా రావుకి టికెట్ ఇవ్వడంతో మెట్టు సాయికుమార్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు భూపతి రెడ్డి నర్సారెడ్డి సైతం టికెట్ ఆశించినప్పటికీ.. ఆ పార్టీ అధినాయకత్వం ఈ స్థానాన్ని కొలన్ హన్మంత్ రెడ్డి కేటాయించింది. దీంతో భూపతి రెడ్డి నర్సారెడ్డి సైతం అలిగి..పార్టీ ప్రచార కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో అసంతృప్త నేతలతో మొదటికే మోసం వచ్చే ప్రమాదముందని గ్రహించిన కాంగ్రెస్ అధిష్టానం.. నష్టం జరగకుండా టీపీసీసీ ముఖ్య నేతలను రంగంలోకి దింపారు. తాజాగా ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు భూపతిరెడ్డి నర్సారెడ్డితో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, చరణ్ కౌశిక్ యాదవ్ సమావేశయ్యారు. ప్రస్తుత అభ్యర్థితో కలిసి పని చేసి పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేయాలని ఆయన్ను కోరారు. భవిష్యత్తులో తగిన ప్రాధాన్యం ఉంటుందని హామీఇచ్చారు. అలాగే గోషామహల్ టికెట్ ఆశించిన మెట్టు సాయికుమార్ నివాసానికి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి వెళ్లి చర్చలు జరిపారు. ఆయన్ను మల్లురవి సముదాయించడంతో మెత్తాపడినట్టు తెలిసింది. మొత్తానికి రెండవ విడుత జాబితా ప్రకటనలోపే అసంతృప్త, అసమ్మతి నేతలను ఎక్కడికక్కడ బుజ్జగించే ప్రయత్నాల్లో ఆ పార్టీ పెద్దలు బిజీబిజీగా ఉన్నారు.

స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో డీఈవోకు సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

దసరా పండుగను పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణికి కార్యాలయ ఈడీ బి.శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ డేవిడ్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఈసీ ముజాహిద్, వారి కార్యవర్గం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు, ఎఫ్ఏవో శ్రీనివాసులు, సెక్టోరియల్ అధికారులు కనీజ్ ఫాతిమా, ఉమా దేవీ, అరుణ్, లావణ్య, సోహైల్, ఇమ్రాన్, బషీర్, రాజ్‌కుమార్, చక్రవర్తి, తకిఅలీ, సుగుణా రెడ్డి, ప్రవీణా, సూర్య ప్రకాష్, వెంకటేష్, గిరిజా, జకీర్, నర్సింహ్మా, రాణి, సోమిరెడ్డి, శ్రీకాంత్ ఎండీఎం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ముజీబ్‌కు సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

దసరా పండుగను పురస్కరించుకుని బుధవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఖలీద్ అహ్మద్, అడ్వైజర్ వెంకట్ రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి దేవేందర్‌ని ఆ సంఘం జిల్లా సహాధ్యక్షుడు, పాఠశాల విభాగం జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ డేవిడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫెరోస్ అహ్మద్, ఈసీ ముజాహీద్, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, జకీర్, కృష్ణ, అనిల్, అజీజ్, సాదత్, జమీల్, పరమేష్, ఉస్మాన్, రోహిత్, మహమ్మద్, జీషన్ పాల్గొన్నారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





చిన్నారులకు పోషకాహారం అందేదెన్నడో...!?

ఆహార అలవాట్లపై దుష్ప్రచారాలు...అశాస్త్రీయ వైఖరులు

- శాపంగా మారిన పెద ధోరణులు
- అధిక పనిభారంతో కుదేలవుతున్న అంగన్‌వాడీలు



న్యూఢిల్లీ : చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని ఎలా నివారించాలన్న విషయంపై కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఈ నెల 11న నూతన ప్రొటోకాల్ విడుదల చేశారు. ఆరోగ్యం, అభివృద్ధి విషయాలలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని అంగీకరిస్తూనే దేశం ఎదుర్కొంటున్న ముఖ్య మైన సవాళ్లలో ఇది కూడా ఒకటని ప్రొటోకాల్ తెలిపింది. పోషకాహార లోపం కారణంగా తలెత్తే స్వల్పకాలిక, దీర్ఘకాలిక పరిణామాలను సరిచేయడం కష్టమేనని కూడా తేల్చింది. చిన్నారుల్లో పౌష్టికాహార లోపం ఏర్పడడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఆదాయాలు తక్కువగా ఉండడం, కుటుంబాలు పెద్దవిగా ఉండడం, లింగ వివక్ష, పంట విధానాలలో మార్పులు, అవగాహనా లోపం, ఆరోగ్యం సరిగా లేకపోవడం వంటి కారణాల వల్ల ఆహార అసమతుల్యత ఏర్పడుతుంది. పిల్లలకు ఆహార లభ్యత తగ్గిపోతుంది. వారు సంప్రదాయక ఆహార అలవాట్లకు దూరమవుతారు. 0-6 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2018లో చేపట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమం ఆశించిన స్థాయిలో ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. ఈ కార్యక్రమంలో కొన్ని మార్పులు చేరుస్తూ తాజాగా ప్రభుత్వం ప్రొటోకాల్‌ను విడుదల చేసింది.

ప్రొటోకాల్ ఏం చెబుతోంది?

పిల్లలకు అందించే ఆహారంలో విధిగా పాలు, గుడ్లను చేర్చాలని ప్రొటోకాల్ సూచించింది. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు మాత్రమే కాకుండా పిల్లలందరికీ వారంలో అన్ని రోజులూ గుడ్లను ఇవ్వాలి. ఒకవేళ కుల, మత, ఆరోగ్య పరమైన ఆంక్షలు ఉన్నట్లయితే అలాంటి పిల్లలకు అదనంగా మరో గ్లాసు పాలు లేదా ఓ కప్పు పెరుగు ఇవ్వవచ్చు. తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు అంగన్‌వాడీ కార్యకర్తలు 'ఆకలి' పరీక్ష జరపాలని తాజా ప్రొటోకాల్ సూచించింది. ఇందుకోసం బాగా వేడిచేసిన ఆహారాన్ని ఉపయోగిస్తారు. ఈ పరీక్షలో ఫెయిల యిన చిన్నారులను మాత్రమే పోషకాహార పునరావాస కేంద్రాలకు (ఎన్ఆర్‌సీలు) పంపుతారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని అనుబంధ పోషకాహార కార్యక్రమంలో నమోదు చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వద్దకు పంపుతారు. ఈ పరీక్ష అంత విశ్వసనీయమైనది కాదు.

అడ్డంకులు...అవరోధాలు

సంప్రదాయ ఆహారాన్ని తినాలని పెద్దలు తరచూ చెబుతుంటారు. అయితే ఆర్థిక, రాజ కీయ, సామాజిక కారణాల వల్ల చాలా మందికి ఆది సాధ్య పడడం లేదు. కొన్ని కులాలు, జాతుల వారు జంతు వనరుల నుండి లభించే ఆహారాన్ని తీసుకుంటారు. అయితే అదేదో పెద్ద నేరమైనట్లు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. మన దేశంలో ఈ ధోరణి బాగా కన్పిస్తోంది. ఉదాహరణకు అక్షయ పాత్ర వంటి సంస్థలు అనేక రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజన కాంట్రాక్టులు తీసుకుంది. అయితే ఈ సంస్థ అశాస్త్రీయమైన సాత్వికాహార వైఖరిని అవలంబిస్తూ పిల్లలకు మాంసం, గుడ్లు ఇవ్వడం లేదు. దీంతో చిన్నారుల్లో పౌష్టికాహార లోపం తలెత్తుతోంది. గోవధ నిషేధం, ముస్లింలను ఆర్థికంగా బహిష్కరించడం, మాంసం దుకాణాలు నిషేధించడం వంటి మతపరమైన చర్యలు, పెడధోరణుల కారణంగా చిన్నారులు పోషకాహారానికి దూరమవుతున్నారు. ఒకవైపు పిల్లలకు పోషకాహారం అందించాలని చెబుతున్న ప్రభుత్వమే మరోవైపు ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోంది.

అంగన్‌వాడీలపై అదనపు భారం

నూతన ప్రొటోకాల్ ప్రకారం పోషకాహార లోపాన్ని అనేక కేటగిరీలు విభజించారు. పిల్లలు ఏ కేటగిరీకి చెందుతారో అంగన్‌వాడీలే నిర్ధ యించాలి. దీనివల్ల వారిపై మరింత పనిభారం పడుతుంది. అసలు అంగన్‌వాడీ కేంద్రాలలోనే సరైన సౌకర్యాలు లేవు. 21% కేంద్రాలలో మరు గుదొడ్డి లేదు. పిల్లలు ఆరు బయటే కాలకృత్యాలు తీర్చుకోవాల్సి వస్తోంది. కేవలం 87.5% కేంద్రాలకు మాత్రమే తాగునీటి సౌకర్యం ఉంది. మిగిలిన కేంద్రాలలో అపరిశుభ్రమైన నీటితోనే పిల్లలకు వంట చేసి పెడుతున్నారు. మరుగు దొడ్లు, తాగునీరు లేని అంగన్‌వాడీ కేంద్రాలు తల్లులకు, సమాజానికి ఏ విధంగా వాటి ప్రాధాన్యతపై బోధించగలవు? పిల్లలకు చదు వు చెప్పడం, వండి వార్చడం వంటి పనులకే అంగన్ వాడీ కార్యకర్తలు పరిమితం కావడం లేదు. పోషకా హార లోపంతో బాధపడుతున్న పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది.

చిరుధాన్యాల వినియోగం మంచిదేనా?

అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న చిరుధాన్యాల ఆహారంలో అమినో యాసిడ్లు పూర్తి స్థాయిలో ఉండవు. పైగా ఆ ఆహారంలో ఉండే అధిక పీచు పదార్థం కారణంగా పిల్లలకు ఉదర సంబంధ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వారానికి ఒక రోజు చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని అందించాలని ప్రొటోకాల్ చెబుతోంది. అలవాటు లేని ఆహారాన్ని అందించడం వల్ల పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తడం మాత్రం ఖాయం.

పోషకాహారం లోపిస్తే...

పోషకాహారం లోపిస్తే పిల్లల్లో అనేక అనారోగ్య సమస్యలు కన్పిస్తాయి. రక్తహీనత, రేచీకటి, మానసిక వైకల్యం, చర్మ వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, ఉదర సమస్యలు వంటివి చిన్నారుల్ని పట్టి పీడిస్తుంటాయి. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పోషకాహార లోపం కలిగిన చిన్నారులను ఆధార్ ఆధారంగా గుర్తిస్తున్నారు. దీనివల్ల లక్షలాది మంది పిల్లలకు ఈ పథకం అందుబాటులో లేకుండా పోతోంది.

ఎరువులపై సబ్సిడీకి రూ.22,303 కోట్లు విడుదల

- కేంద్ర మంత్రివర్గ నిర్ణయం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రబీ పంట సీజన్‌లో (2023 అక్టోబర్ 1 నుంచి 2024 మార్చి 31) నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి వివిధ పోషకాల కోసం పోషక ఆధారిత సబ్సిడీ రేట్లను (ఎన్బీఎస్) కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. బుధవారం నాడిక్కడ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్రమంత్రి వర్గం జరిగింది. ఎరువులపై సబ్సిడీ కోసం రూ.22,303 కోట్ల విడుదలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అయితే ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు పెరిగినా.. రైతులు మాత్రం డీఏపీ (డై అమోనియం ఫాస్ఫేట్) ఎరువును బస్తాకు రూ.1,350 మాత్రమే చెల్లించి తీసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వివరాలు వెల్లడించారు.అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఈఏ), ఉత్తరాఖండ్‌లోని జమ్రానీ డ్యామ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్‌ను ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన-వేగవంతమైన నీటిపారుదల ప్రయోజన కార్యక్రమం (పిఎంకెఎస్ వై-ఎఐబిపి) కింద, జలవనరుల శాఖ కింద చేర్చడానికి ఆమోదించింది. 2028 మార్చి నాటికి రూ.2,584.10 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఉత్తరాఖండ్‌కు రూ.1,557.18 కోట్ల కేంద్ర మద్దతును సిసిఈఏ ఆమోదించింది.

అమిత్ షాతో పవన్ కళ్యాణ్ భేటీ

- తెలంగాణలో పొత్తులపై చర్చ

నవతెలంగాణ...న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో బీజేపీ-జనసేన పొత్తు, సీట్ల సర్దుబాటు పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భేటి అయ్యారు. బుధవారం ఢిల్లీలోని కృష్ణ మీనన్ మార్గ్ లో అమిత్ షా నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ లు పాల్గొన్నారు. దాదాపు 45 నిమిషాల పాటు సాగిన ఈ భేటీలో రెండు పార్టీల మధ్య సీట్ల పంపకాలపై చర్చ జరిగినట్టు తెలిసింది. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్ ... పవన్ కళ్యాణ్ ను కలిసి తెలంగాణలో బీజేపి మద్దతు ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయితే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, సెటిలర్లు ఎక్కువగా ఉన్న, పాపులారిటీ ఉన్నప్రాంతాల్లో 32 సీట్లు తమకు కేటాయించాలని జనసేన పట్టుబడుతున్నట్లు తెలిసింది. కానీ బీజేపీ నుంచి కేవలం 10 స్థానాలు మాత్రమే బీజేపి కేటాయించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా... జనసేన నుంచే పొత్తుపై విజ్ఞప్తి వచ్చిందని, ఆ దిశలో తెలంగాణలోనూ పవన్ కళ్యాణ్ ను మద్దతు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. అయితే ఈ పొత్తులపై త్వరలో స్పష్టత రానున్నట్టు నేతలు తెలిపారు.

ఎవరిష్టం వారిది : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్టీ మారే విషయంలో ఎవరిష్టం వారిదని కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. రాజగోపాల్‌రెడ్డి బీజేపీకి రాజీనామా చేసిన అంశంపై ఆయన బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ కాదని ఆయన చెప్పటం సరిగాదన్నారు. ఆయన కాదంటే కాకుండా పోదన్నారు.

బీజేపీపై నిందలేయడం తగదు : లక్ష్మణ్

పార్టీకి రాజీనామా చేసి పోతూ రాజగోపాల్‌రెడ్డి నిందలేయడం సరిగాదని ఎంపీ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. కార్యకర్తలు శ్రమించడం వల్లనే పార్టీ ఈ స్థాయికి ఎదిగిందన్నారు. జాతీయ నాయకుల సమక్షంలో పార్టీలో చేరి ఇష్టానుసారంగా మాట్లాడటం సరిగాదన్నారు. ఆయనకు బీజేపీ ఎంతో ప్రాధ్యానత్య కల్పించిందన్నారు. ఇలా చేయడం తగదన్నారు.

నేను బీజేపీలోనే ఉంటా : వివేక్

తాను బీజేపీలోనే ఉంటానని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యులు వివేక్ వెంకటస్వామి తెలిపారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. తాను పార్టీ మారుతున్నాననే ప్రచారంలో వాస్తవం లేదన్నారు. తాను పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా పోటీచేస్తానని చెప్పారు.

రాజగోపాల్‌రెడ్డి మాట మార్చారు : ఈటల

తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని చెప్పిన రాజగోపాల్‌రెడ్డి ఇప్పుడు ఎలా మాటమార్చారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రశ్నించారు. హుజురాబాద్, గజ్వేల్ నియోజకవర్గాల్లో తానే గెలుస్తానని చెప్పారు. మర్రి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ..రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారటం దురదృష్టకరమని చెప్పారు. కాంగ్రెస్సే ప్రత్యామ్నాయం అని భావించి అందరూ ఆ పార్టీ వైపు మళ్లుతున్నారని తెలిపారు. భవిష్యత్‌లో బీజేపీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. తాను పార్టీ మారుతున్నానంటూ వస్తున్న వార్తలను ఖండించారు.

ఐదు రాష్ట్రాల్లో అధికారం మాదే

- కాంగ్రెస్ చీఫ్ ఖర్గే



కలబుర్గి (కర్నాటక) : వచ్చే నెలలో శాసనసభ ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ పాలనలో ఉన్న మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని ఆయన చెప్పారు. కర్నాటకలోని కలబుర్గిలో ఖర్గే బుధవారం ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ పని తాము సజావుగానే చేసుకుంటున్నాయని, ఆయా రాష్ట్రాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేవని అన్నారు. ఎన్నికలకు పార్టీ సిద్ధంగా ఉన్నదని, అన్ని రాష్ట్రాల్లోనూ విజయం తమకే లభిస్తుందన్న విశ్వాసంతో ఉన్నామని తెలిపారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి సమస్యల కారణంగా బీజేపీ ప్రజల నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటోందని చెప్పా రు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేకపోయిందని ఖర్గే ఆరోపించారు. 'బీజేపీ ప్రభుత్వం ఎన్ని హామీలు ఇచ్చిన ప్పటికీ ఒక్క దానిని కూడా నెరవేర్చలేదు. అది నిరుద్యోగ సమస్యను పరిష్క రించడం కానివ్వండి. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం కానివ్వం డి. పెట్టుబడులు కానివ్వండి' అని అన్నారు. కర్నాటకను కేంద్రం నిర్లక్ష్యం చేసిం దని మండిపడ్డారు. రాష్ట్రానికి కేంద్ర ప్రాజెక్టులేవీ రాలేదని ఖర్గే గుర్తు చేశారు.

భారత్‌లో తొలి ఆఫ్‌లైన్ ఈఎంఆర్‌ని ప్రారంభించిన హెల్త్‌ప్లిక్స్

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలో వైద్యుల కోసం అతిపెద్ద ఈఎంఆర్ ప్లాట్‌ఫారమ్ అయిన హెల్త్‌ప్లిక్స్, వైద్యుల ప్రాక్టీస్ సులభతరం చేయడానికి తమ ఆఫ్‌లైన్ ఈఎంఆర్‌ని ఈరోజు ప్రారంభించినట్టు వెల్లడించింది. ప్రస్తుతం హెల్త్‌ప్లిక్స్ 300 కంటే ఎక్కువ నగరాల్లో 12,000ం వైద్యులకు సేవలు అందిస్తోంది. ఈ ఆవిష్కరణతో, హెల్త్‌ప్లిక్స్ ఈఎంఆర్ వైద్యులకు 24X7 అందుబాటులో ఉంటుంది. హెల్త్‌ప్లిక్స్ ఈఎంఆర్ యొక్క ఈ వెర్షన్ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సామర్థ్యాల యొక్క చక్కతనాన్ని అందిస్తుంది. వైద్యులు హెల్త్‌ప్లిక్స్ ఈఎంఆర్‌ని ఆఫ్‌లైన్‌లో ఉపయోగించవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉన్నప్పుడల్లా డాటాను క్లౌడ్‌తో సమకాలీకరించవచ్చు. కొత్త వెర్షన్‌లో అందించబడిన సౌకర్యవంతమైన కనెక్టివిటీ, ఇతర ఉత్పాదకత మెరుగుదల కార్యాచరణలు ప్రతిరోజూ కనీసం 10% మంది అదనపు రోగులను చూసేందుకు వైద్యులు సహాయపడతాయి.

హెచ్‌ఎం ఫెస్టివ్ కలెక్షన్ 2023

నవతెలంగాణ - హైదరాబాద్

అన్ని అంశాలలో మెరుపుతో కూడిన వ్యక్తిగతీకరించిన ప్రత్యేక కలెక్షన్ తో వేడుకల సీజన్ కు సాదరంగా హెచ్‌ఎం ఇండియా మిమ్మల్ని ఆహ్వానిస్తోంది. పార్టీకి సిద్ధంగా ఉన్న వస్త్రాలతో కూడిన ఈ కలెక్షన్ బలమైన భుజాలు, క్రాఫ్ట్ టాప్‌లు పట్ షుటింగ్, పార్టీ డ్రెస్సు, మ్యాచింగ్ సెట్ల మధ్య వస్త్రాలలోని సూక్ష్మ వివరాల ను ఈ డిజైన్లు ప్రదర్శిస్తాయి. రైన్‌స్టోన్లు..., సీక్వెన్స్ హై-షైన్ ఫ్యాబ్రిక్లు ప్రతి వస్త్రానికి అధునాతనతను, చైతన్యాన్ని తీసుకు వస్తాయి, అయితే హాట్ పింక్, నారింజ, ఎరుపు, ఇసుక, బంగారం, నలుపు రంగులతో కూడిన కలర్ పాలెట్ వేడుకల ధోరణికి మరింత ఆనందం జోడిస్తుంది. ఈ ఫెస్టివ్ కలెక్షన్ సంవత్సరంలో చాలా ప్రత్యేకమైన సమయంలో వస్తుంది. మేము ఈ కలెక్షన్ పట్ల చాలా ఆసక్తిగా ఉన్నాము. మేము కాంతి యొక్క ప్రాముఖ్యత - కొవ్వొత్తులు, లాంతర్లు మరియు బాణసంచా తో నిజంగా ప్రేరణ పొందాము - దానిని స్పష్టమైన సూర్యాస్తమయ రంగుల (సన్ సెట్ కలర్) పాలెట్గా మార్చాము, దానితో పాటుగా సీక్విన్స్, రైన్‌స్టోన్లు.......శాటిన్లను కూడా తీసుకువచ్చాము. ఈ కలెక్షన్ మెరుపు ప్రకాశంతో ఆకర్షణీయంగా ఉంటుంది. ప్రతి ఒక్కరినీ తమ పార్టీ లుక్లో చూడటానికి మేము వేచి ఉండలేము! అని హెచ్‌ఎంలో కాన్సెప్ట్ డిజైనర్ ఎలియానా మస్దలోస్ చెప్పారు.

సెయింట్ బొటానికా ప్రచారకర్తగా కరీనా కపూర్


నవతెలంగాణ - హైదరాబాద్

ప్రముఖ డైరెక్ట్-టు-కన్స్యూమర్ బ్యూటీ బ్రాండ్, దక్షిణాసియాలోని అతి పెద్ద బ్యూటీ, వ్యక్తిగత సంరక్షణ సమ్మేళనం, గుడ్ గ్లామ్ గ్రూప్‌లో భాగమైన సెయింట్ బొటానికా, నటి, బ్రాండ్ ప్రచారకర్త కరీనా కపూర్ ఖాన్‌తో కలిసి కొత్త డిజిటల్ వీడియో క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. మొరాకో అర్గాన్ హెయిర్ కేర్ శ్రేణి కోసం, సమర్థవంతమైన స్వీయ-సంరక్షణ ఉత్పత్తులను రూపొందించేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ పదార్థాలను తాము క్యూరేట్ చేస్తామని బ్రాండ్ వాగ్దానాన్ని ఆమె ప్రత్యేకంగా చాటి చెప్పారు. తమ సెల్ఫ్-కేర్ ఉత్పత్తులలో ప్రపంచంలోని అత్యుత్తమ పదార్థాలను వినియోగదారులకు అందించేందుకు సెయింట్ బొటానికా నిబద్ధతను ఈ క్యాంపెయిన్ చాటి చెబుతుంది. మొరాకో నుంచి సేకరించిన అర్గాన్ ఆయిల్‌ని కలిగిన విలాసవంతమైన, శక్తివంతమైన మిశ్రమాల శ్రేణిని- ప్రపంచవ్యాప్తంగా ఉన్న శక్తివంతమైన పదార్థాలను ఉపయోగించడం, గొప్ప, సమర్థవంతమైన సూత్రీకరణలను రూపొందించడం, ఉత్పత్తులు హానికరం లేకుండా ఉండేలా చూసుకోవడం, రసాయనాలు లేకుండా మరియు హామీ ఫలితాల కోసం కఠినమైన శాస్త్రీయ పరీక్షలను నిర్వహించడం సెయింట్ బొటానికా ప్రధాన లక్షణం అని ఈ క్యాంపెయిన్ వివరిస్తుంది. కరీనా కపూర్ ఖాన్ విస్తారమైన అప్పీల్‌ను సద్వినియోగం చేసుకుంటూ, రూపొందించిన డిజిటల్ వీడియో క్యాంపెయిన్ కొత్త తరం వినియోగదారులను ఆకట్టుకునేలా చేస్తుంది. వారి స్వీయ-సంరక్షణ అవసరాలలో అధిక-నాణ్యత పదార్థాలను అందించాలనే బ్రాండ్ వాగ్దానాన్ని ఇది నొక్కి చెబుతుంది.

దేశంలో విద్యుత్ వాడకం పెరుగుతోంది

2050 నాటికి ప్రపంచంలోనే అత్యధిక వినియోగం


వరల్డ్ ఎకనమిక్ ఔట్‌లుక్ నివేదిక



న్యూఢిల్లీ : రాబోయే మూడు దశాబ్దాలలో మన దేశం ప్రపంచంలోనే అత్యధికంగా విద్యుత్‌ను వినియోగించే దేశంగా నిలుస్తుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఈఏ) విడుదల చేసిన వరల్డ్ ఎకనమిక్ ఔట్‌లుక్ నివేదిక తెలిపింది. 2050 నాటికి మొత్తం ఆఫ్రికాలో కంటే మన దేశంలోనే విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని వివరించింది. నివాస గృహాలలో ఏసీల వినియోగం పెరగడమే దీనికి కారణం. నివేదిక అంచనాల ప్రకారం మన దేశంలో ఇంధన సరఫరా 2022లో 42 ఎక్సాజౌల్స్ (ఈజే)గా ఉండగా అది 2030 నాటికి 53.7 ఈజేగా, 2050 నాటికి 73 ఈజేగా పెరుగుతుంది. మన దేశంలో గత ఐదు దశాబ్దాల కాలంలో 700 వడగాల్పులు వీచాయి. వీటి కారణంగా 17 వేల మంది చనిపోయారు. ఈ నేపథ్యంలో రాబోయే కాలంలో ఏసీల వాడకం గణనీయంగా పెరగబోతోంది. వాస్తవానికి 2010తో పోలిస్తే ఏసీల వాడకం మూడు రెట్లు పెరిగింది. ప్రతి వంద కుటుంబాలలోనూ 24 కుటుంబాలలో ఏసీలు ఉన్నాయి. 'చల్లదనం పొందాలంటే ఏసీలు వాడాలి. అప్పుడు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. విద్యుత్ వినియోగం ఉష్ణోగ్రతలపై ఆధారపడి ఉంటుంది. భారత్‌లో ఉష్ణోగ్రతలు 25 డిగ్రీలు దాటాయి. దీంతో విద్యుత్ వినియోగం ఇప్పటికే పెరిగింది' అని ఐఈఏ తెలిపింది. 2050 నాటికి దేశంలో ఏసీల వినియోగం తొమ్మిది రెట్లు పెరుగుతుందని నివేదిక అంచనా వేసింది. టీవీలు, ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మిషన్ల వినియోగం కూడా పెరుగుతోందని తెలిపింది. కాగా చమురుకు డిమాండ్ కూడా పెరుగుతోంది. 2022లో రోజుకు 5.2 మిలియన్ బ్యారల్స్ చమురును వినియోగించగా అది 2030 నాటికి 6.8 మిలియన్ బ్యారల్స్‌కు, 2050 నాటికి 7.8 మిలియన్ బ్యారల్స్‌కు చేరుతుందని నివేదిక అంచనా వేసింది.

తప్పిన హిండెన్‌బర్గ్ అంచనా

అదానీ టోటల్ గ్యాస్‌లోనే షేర్ల ధరలు భారీగా పతనం



న్యూఢిల్లీ : అదానీ గ్రూపులో జరిగిన అక్రమాలు, అవకతవకలపై హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ నివేదికను బయటపెట్టి తొమ్మిది నెలలు గడిచాయి. తన నివేదిక బహిర్గతమైన తర్వాత అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల ధరలు 85% తగ్గుతాయని హిండెన్‌బర్గ్ అంచనా వేసింది. అదానీ గ్రూపునకు చెందిన ఏడు కీలక లిస్టెడ్ కంపెనీలలో వాటాల విలువ పతనమవుతుందని హిండెన్‌బర్గ్ అంచ నా వేయగా ఒకే ఒక కంపెనీ 'అదానీ టోటల్ గ్యాస్'లో మాత్రమే ఆ సంస్థ అంచనాలు నిజమయ్యాయి. మరో రెండు కంపెనీలు... అదానీ పవర్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌లో వాటాల విలువ తగ్గకపోగా పెరిగింది. జనవరిలో హిండెన్‌బర్గ్ నివేదిక బయటపడే సమయానికి ఈ రెండు కంపెనీల వాటాల విలువతో పోలిస్తే ప్రస్తుతం వాటి విలువ పెరిగింది.

అదానీ గ్రూపు కార్పొరేట్ అవకతవ కలకు పాల్పడిందని, షేర్ల ధరలను ఎక్కువ చేసి చూపిందని హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం తెలిసిందే. తన నివేదికను బయటపెట్టిన తర్వాత అదానీ గ్రూపునకు చెందిన అదానీ పవర్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్ (ప్రస్తుతం అదానీ ఎనర్జీ సొల్యూషన్స్), అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ విల్మర్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ కంపెనీల వాటాల విలువ పతనమవు తుందని ఆ సంస్థ అంచనా వేసింది. అయితే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) లో రోజువారీ స్టాక్ వ్యాపారానికి సంబంధించిన సమాచారాన్ని విశ్లేషిస్తే ఒక్క అదానీ టోటల్ గ్యాస్ కంపెనీలోనే షేర్ల ధరలు 85% తగ్గాయని తేలింది. గత సంవత్సరం రెండో త్రైమాసిక కాలంతో పోలిస్తే ఈ ఏడాది జూన్‌తో అంతమైన రెండో త్రైమాసిక కాలంలో అదానీ టోటల్ గ్యాస్ నికర లాభం కేవలం ఏడు శాతం మాత్రమే పెరిగింది. హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ వాటాల విలువ 73.3%, అదానీ గ్రీన్ ఎనర్జీ వాటాల విలువ 54%, అదానీ విల్మర్ వాటాల విలువ 43%, అదానీ ఎంటర్‌ప్రైజెస్ వాటాల విలువ 33% తగ్గింది. అయితే హిండెన్‌బర్గ్ అంచనా వేసినట్లు 85% తగ్గలేదు. అదే సమయంలో అదానీ పవర్ వాటాల విలువ 15%, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ వాటాల విలువ 1% పెరిగింది.

శ్రీశైలం గౌడ్‌పై వివేక్ దాడిని ఖండిస్తున్నాం : లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ ఎమ్మెల్యే, బీజేపీ కుత్బుల్లాపూర్ అభ్యర్థిగా బరిలో ఉన్న కూన శ్రీశైలం గౌడ్‌పై ఎమ్మెల్యే కేపీ వివేకానంద దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంపీ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడిపోతుందన్న భయంతో సమాధానం చెప్పుకోలేక బీజేపీ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఒక పార్టీ నుంచి బరిలో ఉన్న అభ్యర్థిపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తెలిపారు. ప్రచార మాధ్యమాల సాక్షిగా ఒక ప్రచార మాధ్యమం నిర్వహిస్తున్న లైవ్‌లోనే దాడికి పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

నోళ్లల్లోనే నానుతున్న కుప్టి

ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుప్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తామని చెప్పిన నాయకుల హామీ నీటి మూటలుగానే మిగిలిపోతోంది. అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతామన్న పాలకుల మాట అమలుకు నోచుకోవడం లేదు. స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ హామీనిచ్చినా కార్యరూపం దాల్చ లేదు. డీటేల్స్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్) సిద్ధమైనా భూసేకరణలో తీవ్ర జాప్యం జరుగుతోంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు జిల్లాలో పర్యటించిన ప్రతిసారీ ప్రజలను మభ్యపెట్టేందుకు ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ప్రస్తావించినా ఎలాంటి ముందడుగూ పడటం లేదు. నిధుల కేటాయింపూ కాగితాలకే పరిమితమవుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా కడెంకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌తో పాటు చుట్టుపక్కల మండలాలకు సాగు నీరందించడం గగనంగా మారుతోంది.

ప్రాజెక్టు హామీ నెరవేరేదెన్నడో..?

- నీటి మూటలుగానే నాయకుల మాటలు
- ఏండ్లు గడుస్తున్నా కొలిక్కిరాని ప్రాజెక్టు నిర్మాణం
- అందని తాగు.. సాగు నీరు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కడెంకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌తో పాటు చుట్టుపక్కల మండలాలకు సాగునీరందించడానికి కుప్టి ప్రాజెక్టు నిర్మాణణం చేయాల్సిన అవసరం ఏర్పడింది. తెలంగాణ ఉద్యమ సమయంతో పాటు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతామని పలుమార్లు హామీనిచ్చారు. అధికారులు కుప్టి గ్రామం వద్ద నిర్మాణానికి అవసరమైన డీపీఆర్‌ను తయారు చేశారు. 5.30టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించే ఈ ప్రాజెక్టుకు రూ.900కోట్లు అవసరమవుతాయని తొలుత అంచనా వేశారు. ఆలస్యం కావడంతో తాజాగా 2023-24 ఏడాది సవరించిన అంచనా ప్రకారం రూ.1300కోట్లు అవసరమవుతాయని అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 18వేల ఎకరాలకు సాగునీరందించొచ్చని ప్రతిపాదించారు. చుట్టుపక్కల సుమారు 2500 ఎకరాల వరకు ముంపునకు గురవుతాయని అధికారులు భావించారు. అప్పటి నుంచి ప్రతి బడ్జెట్‌లో కుప్టికి నిధులు కేటాయింపులు చేస్తున్నా విడుదల మాత్రం కావడం లేదు. కొన్ని నెలల కిందట కూడా రూ.300కోట్లు విడుదల చేస్తూ పరిపాలన అనుమతులు మంజూరు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించినా కాగితాలకే పరిమితమైంది. దీంతో ఉద్యమ సమయం నుంచి ఇప్పటి వరకు కుప్టి ప్రాజెక్టు అంశం ప్రజాప్రతినిధులు, జనం నోళ్లలో నానుతుంది తప్పితే కార్యరూపం దాల్చడం లేదు.



ఏండ్లు గడుస్తున్నా అతీగతి లేదు..!

కుప్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడితే కడెం ప్రాజెక్టుకు ముప్పు తప్పడంతో పాటు సమీప మండలాలకు సాగు నీరందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి.. ఆ తర్వాత లిఫ్టుల వద్ద నేరడిగొండ, బజార్‌హత్నూర్, ఇచ్చోడ, సిరికొండ, ఇంద్రవెల్లి, బోథ్ మండలాలకు సాగు నీరందించాలని భావించింది. ఇందుకు సంబంధించి డీపీఆర్ సిద్ధం చేసినా పనుల్లో ముందడుగు పడటం లేదు. కనీసం సమీప గ్రామాల రైతులతో మాట్లాడటం.. భూసేకరణ చేపట్టడం వంటి చర్యలేమీ చేయలేదు.

ప్రాజెక్టు నిర్మాణం త్వరగా చేపట్టాలి

కుప్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం త్వరగా చేపట్టాలి. రాష్ట్రం ఆవిర్భావ సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కావడం లేదు. నిర్మిస్తామని పలుమార్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు. భూసేకరణలో భాగంగా స్థానిక రైతులతో మాట్లాడి వారికి అనుకూలమైన పరిహారం ఇప్పించాలి. లిఫ్ట్ ఏర్పాటు చేసి సమీప మండలాలకు సాగునీరందించాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీని త్వరగా నెరవేర్చాలి.

- సంగెపు బొర్రన్న, రైతు నాయకుడు